AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
aashithanews | akshithatelugudaily
ఆదివారం, ఆగస్టు 24, 2025 | సంపుటి : 15 సంచిక : 288 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure




# ఓట్ చోరీ... గద్దీ ఛోడ్

## ఓట్ చోరీపై లోగో ఆవిష్కరణ

- తెలంగాణలోనూ నిరసనలు
- బీసీలకు 42 శాతం పార్టీ టికెట్లు
- బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం
- కేసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం
- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ క్రమం లోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉ త్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం మిగతా 2లో..

# ఇళ్లకు రూ.12 లక్షలివ్వాలి

### రూ.5 లక్షలతో నిర్మాణం అసాధ్యం

### మంత్రి పొంగులేటితో ఈటల రాజేందర్ భేటీ

### మల్కాజిగిరి సమస్యలపై చర్చ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** బిజెపి ఎంపిలు అయినప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ మిగతా 2లో..

# నాది కాదు... అది సుప్రీం తీర్పు

### సల్వాజుడుంపై తీర్పు

### హోంమంత్రి చదివితే బాగుండు

### ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని మిగతా 2లో..




# అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత

### సుంకాల వ్యవహారం

### పోస్టల్ శాఖపై తీవ్ర ప్రభావం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది. అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం వెల్లడించింది. కొన్ని మినహాయింపులతో భారత్ అమెరికాకు తమ పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. భారత్‌పై పలు రకాల సుంకాల విధింపుల ఆదేశాలను అమెరికా ఈ నెల 29వ తేదీ నుంచి అమలులోకి తీసుకు వస్తోంది. ఈ క్రమంలోనే 800 డాలర్ల వరకూ విలువ చేసే సరుకులపై ఇప్పుడు ఉన్న డ్యూటీ ఫ్రీ మినిమ్స్ రద్దుకు కూడా అమెరికా నిర్ణయించింది. ఈ క్రమంలో పోస్టల్ సర్వీసెస్‌ను భారతదేశం నిలిపివేసింది. ఈ మేరకు భారత పోస్టల్ విభాగం శనివారం మిగతా 2లో..

# పదవుల పందేరం

### పీసీసీ కోర్ కమిటీలో నేతల అభిప్రాయం

### స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై చర్చ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉ త్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు హాజరైపలు కీలక నిర్ణయాలు మిగతా 2లో..




# హైడ్రాతో కబ్జాలకు కళ్లెం

- దేశంలోనే ప్రతిష్టాత్మకం
- నాలాలను రక్షించడం
- ఆక్రమణలు తొలగింపు
- హైడ్రా కమీషనర్ రంగనాథ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైడ్రాతో కబ్జాల కు కళ్లెం పడింది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన హైడ్రా ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి సంస్థ లేదు. హైదరాబాద్‌లో వరదలు, మురుగు నీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని మిగతా 2లో..

## అధికార లాంఛనాలతో

# సురవరం అంత్యక్రియలు

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధా కర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్‌ను సీఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌ లి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆదివారం మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.




# మా ఉత్పత్తులు నచ్చకపోతే కొనకండి

### పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్

### ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

### విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా మిగతా 2లో..

## రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్

# బకాయిలు మాఫీ చేయాలి

### సిరిసిల్ల కార్మికులను ఆదుకోవాలి

### డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ లేఖ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు మిగతా 2లో..

## నేడు తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ పుష్కర మహోత్సవం







**ఖమ్మం /అక్షిత బ్యూరో :** తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ పుష్కర మహోత్సవం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరుగుతున్నదని విజయవంతం చేయాలని యూనియన్ మెంబర్ సాయి ప్రసాద్ పిలుపునిచ్చారు. నిన్న మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ పుష్కర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్టిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

అధికారిక ప్రకటన వెలువరించింది. 100 డాలర్ల వరకూ విలువచేసే లెటర్స్, డాక్యుమెంట్లు కానుకలు తప్పితే మిగిలినవి ఏవీ కూడా ఇక అమెరికాకు పోస్టు ద్వారా వెళ్లేందుకు వీలుండదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. మిత్రదేశం భారత్‌ను వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్‌మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో యూఎస్‌కు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఆగస్టు 25 నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి. జూలై 30న అమెరికా యంత్రాంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. 800 డాలర్ల విలువైన వస్తువులపై ఉన్న పన్ను మినహాయింపులను ఉపసంహరించుకుంది. ఫలితంగా అమెరికాకు వెళ్లే అన్ని పోస్టల్ సర్వీసులకు వాటి విలువతో సంబంధం లేకుండా సుంకాలకు లోబడి ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజా ప్రకటన వచ్చింది. 100 డాలర్ల విలువైన గిఫ్ట్ ఐటెమ్స్, లేఖలు, దస్త్రాలకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపు కొనసాగుతోంది. ఇప్పటికే బుకింగ్ పూర్తిచేసినవారికి రీఫండ్ సౌలభ్యం ఉంది. అలాగే సేవల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని వెల్లడించింది.

## ఇళ్లకు రూ.12 లక్షలివ్వాలి



(మొదటిపేజీ తరువాయి)

శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని

ఈటెల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడిరచారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటుందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60–80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతుల్కెనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడిరచారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# ఓట్ చోరీ...గద్దీ ఛోడ్

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహుల్ చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నేతలు చర్చించారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్ లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ






స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవుల పందేరం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా? అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు సమాచారం.

## రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ 3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## నాది కాదు... అది సుప్రీం తీర్పు



(మొదటిపేజీ తరువాయి)

అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీంకోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64 శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య పక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మా ఉత్పత్తులు నచ్చకపోతే కొనకండి

(మొదటిపేజీ తరువాయి)

యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎకనామిక్ టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణ పూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్–అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమి కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ– ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు. మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమ దేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీవల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనం తరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# హైడ్రాతో కబ్జాలకు కళ్ళెం

(మొదటిపేజీ తరువాయి)

భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూల్కైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మహానగర అభివృద్ధి - ఆటంకాలు" అనే అంశంపై,

టీయూడబ్ల్యూజే మీట్-ది-ప్రెస్ ను ఉద్దేశించి హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటా%శీ% అన్నారు. హైడ్రా ఏర్పాటు తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమీషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ,

చెరువులు, నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమీషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు. అలాగే, బతుకమ్మ కుంట, కూకట్ పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమీషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ఈ కార్యక్రమానికి మోడరేటర్ గా వ్యవహరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ స్వాగతం పలికారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు . ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేష్, హెచ్ యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, కార్యదర్శి హమీద్ షౌకత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్ లతో పాటు ప్రింట్






మరియు ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన దాదాపు 90 మంది జర్నలిస్టులు హాజరయ్యారు.

### ఏడాది కాలంలో హైడ్రా...

" హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ తో శనివారం నాడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) "మీట్ - ది - ప్రెస్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

# ఎన్ఎఫ్ బిఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం ,వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు,వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం ,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు కృషి చేయాలని ,ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు .ఆర్ డి ఓ సబ్ కలెక్టర్ లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు ,తహసిల్దారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నిటిని తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకు సమర్పించాలని ,ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ చేశారు. ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులు మాట్లాడారు

## చౌడంపల్లిలో వీధి కుక్కల వీరవిహారం



**నార్కట్ పల్లి అక్షిత, ప్రతినిధి ఆగస్టు 22**

మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో వీధికుక్కలు రోజు రోజుకు పెరిగితున్న వాటి ఆగడాలు అరికట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని గ్రామస్తులు తెలిపారు. గ్రామ ప్రజలు అధికారులను అడిగితే నిమ్మకు నిరెత్తినట్లు సమాధానం ఇస్తున్నారని. శనివారం రోజున ఎస్సీ కాలనీలో విద్యార్థిని కుక్కకాటు వేయడం జరిగింది. గతంలో కూడా ఇలాగే జరిగన కూడ పట్టించుకోనట్లే ఉన్నారు. చౌడంపల్లి గ్రామ ప్రజలు కుక్కల బేడద లేకుండా చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఢిల్లీ ప్రభుత్వం కోర్టు ఆదేశాల మేరకు కుక్కలను చేశారని ఇక్కడ ఎందుకు చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధికార యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.మరి ఊర్లో సర్పంచ్ లేకున్నా, మరి అధికారులు ఎవరూ లేరా గ్రామ లెవల్లో పట్టించుకోనే నాధుడే లేరా? పేదల ప్రాణాలు అంటే లెక్కలేవాని ప్రశ్నించారు

## నెక్కొండలో నేరచరిత్ర కలిగిన యువకుడు జైలుకు




**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

నెక్కొండ గ్రామంలో తరచుగా గొడవలకు దిగుతూ, స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈదునూరి విష్ణువర్ధన్ అలియాస్ బబ్లు (వెంకన్న కుమారుడు) అనే యువకుడిని పోలీసులు జైలుకు పంపారు. గతంలోనూ పలు నేరాల్లో నిందితుడిగా ఉన్న ఇతని అరెస్టుతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో హైదరాబాద్‌లో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడి జైలుకెళ్లి వచ్చిన విష్ణువర్ధన్‌పై గత సంవత్సరం (2024)లో ఒక వ్యక్తిని కొట్టిన కేసు కూడా నమోదైంది. ఈ నేర చరిత్ర ఉన్నప్పటికీ, అతని ప్రవర్తనలో మార్పు రాలేదని పోలీసులు పేర్కొన్నారు.తాజాగా జరిగిన గొడవతో అరెస్టు గత మూడు రోజుల క్రితం, అంటే ఆగస్టు 20, 2025న నెక్కొండలోని తెలంగాణ తల్లి సెంటర్ వద్ద ఒక వ్యక్తితో అకారణంగా గొడవపడి, విష్ణువర్ధన్ అతడిపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధిత వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు వెంటనే కేసు నమోదు చేశారు.అతను గ్రామంలో తరచుగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని స్థానికులు ఫిర్యాదు చేసినట్లు నెక్కొండ ఎస్.ఐ. ఎం. మహేందర్ తెలిపారు. ఈ నేపథ్యంలో, అతనిపై ఉన్న పాత కేసులను కూడా పరిగణనలోకి తీసుకుని, పోలీసులు విష్ణువర్ధన్‌ను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు వివరించారు. ఈ అరెస్టుతో తమకు శాంతి లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలి

**డిండి, సర్కిల్ సీఐ బీసన్న, ఎస్సై బాలకృష్ణ,**

**డిండి / అక్షిత ప్రతినిధి :**



గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండపాల దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు పాటించాలని డిండి సర్కిల్ సీఐ బీసన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి మండల వ్యాప్తంగా వినాయక మండపాలు నిర్వహించే నిర్వాహకులు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండపాల దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని శనివారం వినాయక మండపాలు నిర్వహించే నిర్వాహకులకు పలు సూచనలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా స్నేహభావంతో కలిసి మెలిసి వినాయక చవితి జరుపుకోవాలని మండపాల వద్ద ఎలాంటి అలజడులు సృష్టించకుండా స్నేహభావంతో జరుపుకోవాలని ఆయన అన్నారు.ఎవరైనా మండపాల దగ్గర డీజే లు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పాలన

**జీవీకే మనోహర్**

**భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత న్యూస్:**




కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో పాలన నడుపుతోందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిపోయిందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ తీవ్ర విమర్శలు చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ సెంటర్ నుండి బిజెపి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేపట్టి, మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవీకే మనోహర్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమాన్ని సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని మండిపడ్డారు. వ్యవసాయ పంటలకు అవసరమైన యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూల్లో నిలబడుతుంటే ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ మైలారం రాగి గనులను పునఃప్రారంభించాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, అంబసత్రం భూములకు హక్కు పత్రాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కారుకొండ, సీతారాంపురం సమీపంలో చెక్ డాం నిర్మించడంతో పాటు ఆర్లగండి రోడ్డు, కొత్తూరు రోడ్లను వెంటనే నిర్మించాలని కోరారు. అలాగే మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇవ్వాలని, రైతులకు ఎకరానికి రూ.15000, కౌలు రైతులకు ఎకరానికి రూ.15000, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని వారికి స్థలం మరియు రూ.5 లక్షల సహాయం, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా నెలవారీ పెన్షన్‌ను రూ.4000కి పెంచాలని, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం దయనీయ స్థితిలో ఉందని, సర్పంచుల పదవీకాలం పూర్తయినా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రతరం అయ్యాయని నేతలు పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజా ప్రతిఘటన తప్పదని బిజెపి నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పైడిపాటి రవీందర్, జల్లారపు శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ సాగర్ రెడ్డి, జీవీకే శివ, బడిషా శివాజీ, నవీన్ కుమార్, కవిత, రమాదేవి, గౌరీ, సంపత్, సాంబశివరావు, రాము, వెంకన్న, అరుణ, ధనలక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

### పనసం స్వాతి జ్ఞాపకార్థంగా 40000-/ రూపాయల విలువ గల
## గ్రంథాలయ సామాగ్రి బహుకరించిన: పూర్వ విద్యార్థులు

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి,23**



మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 2015బి2016 బ్యాచ్ వారు తమ క్లాస్ మేట్ కీర్తిశేషులు" పనసం స్వాతి జ్ఞాపకార్థంగా 40000-/ రూపాయల విలువ గల గ్రంథాలయ సామాగ్రిని బహుకరించారు. ముఖ్య అతిథిగా నార్కట్ పల్లి సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దగ్గుల క్రాంతి కుమార్ విచ్చేసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2015-2016 విద్యార్థులను తమ క్లాస్ మేట్ జ్ఞాపకార్థకంగా పాఠశాలకు గ్రంథాలయ సామాగ్రిని బహుకరించడం అభినందనీయమైనదని తెలిపారు. పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి, చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని కోరారు, ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి వార్తాపత్రికలు, కథల పుస్తకాలు, చదివి పఠానశక్తిని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే విద్య ఒక్కటే మార్గంగా తెలిపారు.

కష్టపడి చదువుకోవాలి అందుకు గ్రంథాలయమి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్రీ "శే" పనసం స్వాతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు 2015-2016 పూర్వ విద్యార్థులు స్వాతి తో గల తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశం, పనసం ప్రభాకర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,శిరబోయిన రాజు యాదవ్, గ్రామ యువత గణేష్, పాఠశాల చైర్మన్ మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నాడు రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హై స్కూల్ ప్రహరి గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రెడ్డి, పున్న జగన్మోహన్, గురుజాల అంజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్,గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం,రామిని రమేష్ ఎండి జమీరుద్దీన్ ఎండి అక్రమ్ ఎర్ర శేఖర్ గౌడ్ సాల్వేరు లింగం మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ ధర్నా**

**ములుగు, అక్షిత బ్యూరో:**



వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆగమైన అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లూరు అత్త చెరువు వద్ద ఏటూరు నాగారం బూర్గంపాడు ప్రధాన జాతీయ రహదారిపై బైఠాయించి నినాదాలు చేస్తూ శనివారం ఉదయం గంటకు పైగా భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మి నరసింహారావు, ములుగు మాజీ జడ్పీ చైర్ పర్సన్, నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ, ఆరు నెలల క్రితం వచ్చిన వడగండ్ల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, 24 గంటలు నిరంతర విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని, యూరియా కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మంత్రి సీతక్క క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, భూక్య జంపన్న, తాటి కృష్ణ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, బాడ్స నాగ రమేష్, జిల్లా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, మంగపేట రైతు సేవ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ , వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతుల కంటి ముకుందం, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, గుండారపు రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి మునిగల నరేష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో మరో పోరాటం...

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

**మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గించాలి**

**కార్మికులకు ఈఎస్ఐ..పీఎఫ్ లేకపోతే ఎలా పని చేయాలి?**

**మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐదవ జిల్లా మహాసభలు జయప్రదం**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**




మున్సిపల్ కార్మికులను చిన్న చూపు చూస్తూ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం వర్కర్స్ ను విస్మరిస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐదవ జిల్లా మహాసభ లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గించకపోవడం వల్ల కార్మికులపై పని భారం పడుతుందన్నారు.ఒకవైపు పని భారం పడుతున్న వేతనాలను పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను విస్మరిస్తుందని మండిపడ్డారు. కార్మికులకు వేతనాలు పెంచకపోతే కుటుంబాల పోషణ భారం అవుతుందని పస్తులుండే పరిస్థితులు తలెత్తుతున్నాయని వాపోయారు.భవిష్యత్తులో మరో పోరాటం నిర్వహిస్తామని కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ ఇతర చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో మున్సిపల్ కార్మికుల పక్షాన భవిష్యత్తులో మరో పోరాటం తప్పదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమాదేవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి,సాయిలు ,కోశాధికారి కే. రాజయ్య,నాయకులు యాదగిరి, నాగేశ్వరరావు,సువర్ణ,రాజు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన...



**మొయినాబాద్, అక్షిత న్యూస్:**

నగర శివారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్ వార్డులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎనికేపల్లి రెవెన్యూ పరిధిలోని భాస్కర ఆసుపత్రి వైద్యుల బృందం ఆధ్వర్యంలో సురంగల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు ఎముకల వైద్య పరీక్షలతో పాటు జనరల్ చెకప్ పరీక్షలను వైద్యులు నిర్వహించారు. ఇందుకు సంబంధించి ఆయా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మంది గ్రామస్తులు పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం డాక్టర్ క్రాంతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర చారి, గ్రామపెద్దలు ప్రజలు భాస్కర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

అతనొక సామాన్యుడు... అనితర సాధ్యుడు. అసమాన రాజకీయ ప్రతిభావంతుడు. కమ్యూనిస్ట్ దిగ్గజం. రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... ఉన్న నేటి తరుణంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ.. అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్ర పోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టిన వారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాణ కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుద్కైన మట్టి మనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకు మంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయ రాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజ నేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై

> అతనొక సామాన్యుడు... అనితర సాధ్యుడు. అసమాన రాజకీయ ప్రతిభావంతుడు. కమ్యూనిస్ట్ దిగ్గజం. రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... ఉన్న నేటి తరుణంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ.. అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్ర పోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టిన వారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం.

# అజాత శత్రువు... సురవరం



పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం ఆయనకు అక్కడితో ఏ అబ్బింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనద్కైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆయన చేసిన పోరాటలు, ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్ర రాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్‌ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62 రోజుల పాటు చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్‌ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయ భాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం. సురవరం జీవితం ఆదర్శప్రాయం.

## రామన్నపేట గర్ల్స్ హై స్కూల్‌లో లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

**హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. ఈ సమావేశం లో జడ్జీ మాట్లాడుతూ విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మస్జిద్, ప్యానల్ లాయర్ బి.డేవిడ్, అడ్వకేట్ కునూరు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి, రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. నాగరాజు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్దులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంను ఆకస్మికంగా సందర్శించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత



**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో:**

మండల కేంద్రంలో గల శాంతి నిలయం హర్ఫానైజ్ హెూమ్ ను శనివారం నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థుల ఎంపిక విధానం, వారికి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, హెూమ్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే

**వరంగల్ కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన సిపిఎం పార్టీ**

**ఉన్నోళ్లకే పథకాలు లేనోళ్లకు మొండి చేయి చూపిస్తున్న ప్రభుత్వాలు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12,13వ డివిజన్ లో ప్రజా సమస్యలపై సీపీఎం క్షేత్రస్థాయి సర్వేలు ప్రజా సమస్యలపై సీపీఎం సర్వే దేశాయిపేట ఎంహెచ్ నగర్, వివర్స్ కాలనీ, లెనిన్ నగర్, ఎల్బీనగర్, ఈ రెండు డివిజన్ ల లోని కాలనీల లో ఉన్న సమస్యలను గుర్తిస్తున్న సీపీఎం నాయకులు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలో 12,13వ డివిజన్ లోని పలు కాలనీలో శనివారం ప్రజా సమస్యలపై సీపీఎం క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలు చేస్తూ సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ దేశాయిపేటలో 150 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, కేవలం 32 మందిని మాత్రమే లబ్ధిదారుల జాబితాలో ఉన్నారన్నారు. 12వ డివిజన్ దేశాయిపేట, కుమ్మరివాడ కాపు, వాడ, గొల్లవాడ,అలాగే 13వ డివిజన్ లో నవయుగ కాలనీ, కళ్యాణి నగర్,శ్రీనివాస్ నగర్ కాలనీ, ఏకశిలా నగర్, ఎల్బీనగర్, లో డ్రైనేజీ, సీసీరోడ్డు సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,వీధిలైట్లు, తాగునీటి సౌకర్యం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు పలు సమస్యలు గ్రామస్థులు ఎదుర్కుంటున్నారని తెలిపారు, గణేష్ నగర్ కాలనీలో కుక్కలు కోతుల బెడదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే ప్రజాప్రతినిధులు స్థానిక కార్పొరేటర్,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని, తెలిపారు, పలు కాలనీలో దోమల బెడదతో తీవ్ర అనారోగ్య కారణాలతో దోమ కాటుకు బలవుతున్నారని పేర్కొన్నారు, ఏకశిలా నగర్ లోని మౌలాలి ప్రభుత్వ పాఠశాల ప్రాంతాల్లో కొంత మంది యువత ఆకతాయి చేష్టలకు పాల్పడుతున్నట్టు గుర్తించారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మందు బాబులకు నిలయంగా మారాయి. రాత్రి వేళ్ళలో మందుబాబులు యథే చ్ఛగా మద్యం సేవిస్తున్నారు. మౌలాలి ప్రభుత్వ పాఠ శాలల ఆవరణలో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్య కలా పాలకు పాల్పడుతున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం డివిజన్ ఇలా ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బషీర్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలోసీపీఎం కాశిబుగ్గ ఏరియా నాయకులు మేకల లింగయ్య, కత్తుల వెంకన్న, మార్తా, దయమా, వంగూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తిని మార్చిన ఉన్నతి...

**జైలు సంస్కరణలపై గీతం ఆతిథ్య ఉపన్యాసంలో ప్రఖ్యాత మనస్తత్వవేత్త ప్రొఫెసర్ బీనా చింతలపురి**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:**



ఖైదీలను సంస్కరించి రుజువర్తనలోకి మార్చే ఉన్నతి కార్యక్రమం ద్వారా వారిలో సామాజిక అనుకూల విలువలు, జీవిత నైపుణ్యాలు,నేరం చేయని ప్రవర్తనను పెంపొందించినట్టు ఎమెరిటస్ ప్రొఫెసర్,తీహార్ జైళ్లలో ఉన్నతి కార్యక్రమ డైరెక్టర్, ఉస్మానియా వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బీనా చింతలపురి చెప్పారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్‌ఎస్)లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ఎత్తైన గోడలు,తాళాలు వేసిన ద్వారాల లోపల జీవిత లక్ష్యాలను సున్నితంగా మార్చడం'అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.తెలంగాణ, ఢిల్లీలో జైలు సంస్కరణ,ఖైదీల పునరావాస కార్యక్రమాలలో మార్గదర్శకురాలైన ప్రొఫెసర్ బీనా, తెలంగాణ జైళ్ల డైరెక్టర్ జనరల్ వీ.కే.సింగ్ నాయకత్వంలో చర్లపల్లి జైలులో ఉన్నతి సంస్కరణల కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. ఆంట్రిక్స్-భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సహకారంతో 2015 నుంచి 2023 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని,ఆ తరువాత రాష్ట్రంలోని అన్ని కేంద్ర కారాగాలకు విస్తరించామన్నారు. ఆ తరువాత ప్రేమ్ రావత్ ఫౌండేషన్ (టీపీఆర్‌ఎఫ్), తెలంగాణ జైలు సేవల మద్దతుతో,ఉస్మానియా విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం ద్వారా బ్యూరో ఆఫ్ పోలీసు పరిశోధనా,అభివృద్ధి (బీపీఆర్ అండ్ డీ) ఢిల్లీలోని తీహార్ జైలుకు విస్తరించడానికి దోహదపడినట్టు తెలిపారు.ఈ కార్యక్రమం వెనుక ఉన్న తత్వాన్ని ప్రొఫెసర్ బీనా వివరిస్తూ,ఏ తప్పు కూడా ప్రతికూలం కాదని,తప్పు అనేది ఒకరి జీవితాన్ని నిర్వచించాల్సిన అవసరం లేదని, ఎందుకంటే దానిని సరిదిద్దవచ్చన్నారు.కార్యశాలలు, శిక్షణా మాడ్యూళ్లు,మానసిక అంచనాలు,కౌన్సెలింగ్ సెషన్ల ద్వారా ఈ కార్యక్రమం జైలులో అభిజ్ఞా ప్రవర్తన మార్పు పద్ధతులను ఎలా తీసుకొచ్చిందో ఆమె వివరించారు.మొత్తంగా ఈ చొరవ ఖైదీలలో మార్పుకు బాటలు వేసి తిరిగి తప్పు చేయకుండా నివారించగలిగినట్టు 2019 నుంచి 21 వరకు గణాంకాలతో సహా ఆమె పేర్కొన్నారు.ఉన్నతి యొక్క వినూత్న 5ఆర్ విధానాన్ని ప్రొఫెసర్ బీనా విశ్లేషిస్తూ,కారణం, లక్ష్యాలను తిరిగి మార్చడం, సంస్కరణ,బాధ్యతాయుతంగా ఉండటం,తిరిగి రావడం (జైలుకు కాదు) వంటి వాటి ద్వారా సాధించిన విజయాన్ని విశదీకరించారు.కేస్ స్టడీలు, సైద్ధాంతిక చట్రాలు,మానసిక సాధనాలు,వీడియో ప్రెజెంటేషన్లతో పాటు విద్యార్థులను ఆకర్షించేలా పలు చిత్రాను ఆమె చూపడంతో పాటు పలు కార్యకలాపాలను (యాక్టివిటీస్) చేయించారు.తొలుత,అప్లైడ్ సైకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.దుర్గేష్ నందిని అతిథిని పరిచయం చేసి,కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.పలువురు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

**తహసిల్దార్ లాల్ బహదూర్, సిఐ ఎన్.వెంకటేశ్వర్లు**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నాడు రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. జీవకోటికి అత్యవసరమైన ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుతూ వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి. నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి తకియోద్దీన్, గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి, లవణం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు జినుకల శ్రీనివాస్, బోయపల్లి యాదయ్య, ఆర్గనైజర్ తెలుసూరి మల్లేశం, సహాయ కార్యదర్శిలు మీర్జా హర్షద్, నడిగోడి నాగేష్, ముత్యాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శి నడిగోటి కృష్ణ, సభ్యులు మధ్యగల నరసింహా, నాగటి యాదయ్య, మాంద్ర సత్యనారాయణ, బొడ్డు పరశురాములు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో కెప్టెన్సీకి దూరమైన గిల్..

## బాధ్యతలు అతడికేనా..?



**న్యూఢిల్లీ:** టెస్టు సారథిగా తొలి సిరీస్‌లోనే తన ముద్ర వేసిన శుభ్‌మన్ గిల్ బ్యాటర్‌గానూ గొప్పగా రాణించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లకు కౌంటర్ ఇవ్వడంతో పాటు.. తన కూల్ కెప్టెన్సీతో తగిన నాయకుడు దొరికాడనే ప్రశంసలు అందుకున్నాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో సూపర్ ఫామ్‌తో చెలరేగిన గిల్ దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తాడని అనుకున్నారంతా. దులీప్ ట్రోఫీలో కెప్టెన్‌గా తమ జట్టును టీమిండియా ప్రిన్స్ అలవోకగా గెలిపిస్తాడనుకుంది నార్త్ జోన్ . కానీ. ఈ స్టార్ ప్లేయర్ అనారోగ్యం కారణంగా ఈ టోర్నీకి దూరమయ్యాడు.

దేశవాళీ క్రికెట్ 2025-26 సీజన్‌లో మొదటిదైన దులీప్ ట్రోఫీ ఆగస్టు 28న మొదలవ్వనుంది. జోన్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో నార్త్ జోన్ జట్టు శుభ్‌మన్ గిల్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇంగ్లండ్‌లో ఇరగదీసిన అతడికి కెప్టెన్సీ కట్టబెట్టి.. పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. కానీ, తీరా టోర్నీకి ఐదు రోజుల ముందు గిల్ అనారోగ్యానికి గురయ్యాడు. ఫిజియోథెరపిస్ట్‌లు అతడిని పరీక్షించి కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌లోపు కోలుకొని, ఫిట్‌నెస్ సాధించాలనుకుంటున్నాడు భారత సారథి.

ప్రస్తుతం ఛండీగఢ్‌లోని తన ఇంట్లో సేద తీరుతున్న గిల్ తన ఆరోగ్యం మెరుగయ్యాక నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేయనున్నాడు. దులీప్ ట్రోఫీకి శుభ్‌మన్ గిల్ దూరమైనందున వైస్ కెప్టెన్‌గా ఎంపికైన అంకిత్ కుమార్ నార్త్ జోన్ జట్టును నడిపించే అవకాశముంది. ఆసియా కప్ స్క్వాడ్‌లోని పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలు కూడా ఒకే ఒక మ్యాచ్ ఆడనున్నారు. యూఏఈకి వెళ్లడానికి ముందు ఇద్దరూ ఈస్ట్ జోన్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతారు.

**నార్త్ జోన్ స్క్వాడ్ :** శుభ్‌మన్ గిల్(కెప్టెన్), శుభం ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదొని, యశ్ దయాల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లోత్రా, మయాంక్ దగర్, యధ్‌వీర్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, అన్షుల్ కంభోజ్, అఖీబ్ నబీ, కన్హయ్య వధావన్ (వికెట్ కీపర్).

**రీప్లేస్‌మెంట్స్ :** ఒకవేళ గిల్, అర్ష్‌దీప్, హర్షిత్‌లు ఆసియాకప్ స్క్వాడ్‌కు ఎంపికైతే వీళ్ల స్థానాన్ని భర్తీ చేసేందుకు ముగ్గురిని ఎంపిక చేశారు సెలెక్టర్లు. శుభం రొహిల్లా (గిల్), గుర్నూర్ (అర్ష్‌దీప్ సింగ్), అనుజ్ థక్రాల్ (హర్షిత్ రానా).

# అర్జెంటీనాతో ఫ్రెండ్లీ మ్యాచ్.. కేరళకు వస్తున్న మెస్సీ



**తిరువనంతపురం:** ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్, అర్జెంటీనా జట్టు ఆటగాడు లియోనిల్ మెస్సీ కేరళకు రానున్నాడు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వీ అబ్దుర్‌రహిమాన్ తెలిపారు. ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆడేందుకు అతను కేరళ వస్తున్నట్లు చెప్పారు. నవంబర్ నెలలో ఆ ప్లేయర్ కేరళలో టూరు చేయనున్నాడు. తాజాగా అర్జెంటీనా ఫుట్‌బాల్ సంఘం కూడా ప్రకటన చేసింది. లియోనల్ స్కాలోనీ నేతృత్వంలోని జాతీయ జట్టు పలు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడనున్నట్లు ఏఎఫ్ఏ చెప్పింది. దానిలో భాగంగానే లువాండా, అంగోలా, కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఉంటాయని పేర్కొన్నది. కేరళలో జరిగే స్నేహపూర్వక మ్యాచ్‌ను అక్టోబర్ లేదా నవంబర్‌లో నిర్వహించాలని లిఖితపూర్వక లేఖ కూడా ఇచ్చినట్లు కేరళ మంత్రి తెలిపారు.

నవంబర్ 10 నుంచి 18వ తేదీ మధ్య కొచ్చిలో ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కేరళలో అర్జెంటీనా జట్టుకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువగా ఉన్నది. 2011లో ఓసారి అర్జెంటీనా జట్టు ఇండియాలో పర్యటించింది. అప్పుడు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో వెనిజులాతో ఆడింది.

# శ్రీలంక క్రికెట్‌లో నవతరం..

## ప్రత్యర్థులుగా దిగ్గజాల వారసులు



**కొలంబో:** ప్రపంచ క్రికెట్‌లో వారసత్వం కొత్తేమీ కాదు. తమ తండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో మెరిసిన కుర్రాళ్లు చాలామందే. ఇప్పుడు శ్రీలంక నుంచి మరోతరం రాకెట్‌లా దూసుకొస్తోంది. ఆ దేశ దిగ్గజాలు ముత్తయ్య మురళీధరన్, సన్ జయసూర్య కుమారులు క్లబ్ క్రికెట్‌లో తలపడుతున్నారు. 'ఎస్ఎస్‌సీ' క్లబ్‌కు జయసూర్య తనయుడు రనుక్ జయసూర్య, 'తమిళ్ యూనియన్' జట్టుకు నరేన్ మురళీధరన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దాంతో.. లెజెండరీ ఆటగాళ్ల వారసుల పోరును చూసేందుకు అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు.

శ్రీలంక క్రికెట్‌కు విశేష సేవలందించిన జయసూర్య, మురళీధరన్ ఇద్దరూ ఇద్దరే. ఒకరేమో విధ్వంసక ఓపెనర్‌గా చెలరేగి ఆడితే.. మరొకరు బంతితో మ్యాజిక్ చేశారు. సుదీర్ఘ కాలం జట్టు విజయాల్లో కీలకమైన ఈ ఇద్దరూ రిటైర్మెంట్ తర్వాత తమ వారసులను తీర్చిదిద్దే పనిలో విజయవంతం అయ్యారు.

'పీ.సారా ఓవల్ మైదానంలో ఈరోజు ముఖ్యమైన క్లబ్ క్రికెట్ మ్యాచ్ జరుగనుంది. ఎస్ఎస్‌సీ, తమిళ్ యూనియన్ మధ్య జరిగే ఈ మ్యాచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఎస్ఎస్‌సీ జట్టుకు వెటరన్ జయసూర్య కుమారుడు రనుక్, తమిళ్ యూనియన్ టీమ్‌కు మురళీధన్ కొడుకు నరేన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు దిగ్గజాల వారసులు మైదానంలో తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు' అని ఎక్స్ పోస్ట్‌లో ఒక యూజర్ వెల్లడించాడు.

### అంచనాలు అందుకుంటారా..!

స్పిన్ లెజెండ్ మురళీధరన్ కుమారుడైన నరేన్ నాలుగు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల్లో 11 పరుగులు చేసి రెండు వికెట్లు తీశాడు. కానీ, అతడి తండ్రి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్ల వీరుడిగా చరిత్ర సృష్టించాడు. మిస్టరీ బౌలింగ్‌తో బ్యాటర్లను వణికించిన ముత్తయ్య.. వన్డేల్లో 534 వికెట్లు తీశాడు. టెస్టుల్లో 800 వికెట్లతో ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పాడీ వెటరన్. జయసూర్య కుమారుడు రనుక్ ఇప్పుడిప్పుడే స్టార్‌గా ఎదుగుతున్నాడు. అతడి తండ్రి జయసూర్య వన్డేల్లో 13,430 రన్స్.. టెస్టుల్లో 6,973 పరుగులు సాధించాడు. ఆల్‌రౌండర్ అయిన అతడు వన్డేల్లో 323 వికెట్లు, టెస్టుల్లో 98 వికెట్లు పడగొట్టాడు.




## బిజినెస్ Business

# ఇక ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినం..

## చెల్లించని చలాన్‌లపై మరిన్ని ఛార్జీలు!

**లక్నో:** ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానాలు విధించడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది. ఆ శాఖ అధికారి ప్రకారం.. ఆగస్టు 10 నుండి చలాన్ వసూలు చేసే కొత్త విధానం అమలులోకి వచ్చింది. నిబంధనలు రానున్న రోజులలో అన్ని రాష్ట్రాలలో కూడా అమలు అయ్యే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఆగస్టు 10 నుండి కొత్త చలాన్ రికవరీ విధానం అమలులోకి వచ్చిందని రవాణా కమిషనర్ బ్రజేష్ నారాయణ్ సింగ్ తెలిపారు. ఈ ఆలస్య రుసుము చలాన్ మొత్తంలో 5 నుండి 10 శాతం వరకు ఉంటుంది. అంటే రూ. 1,000 చలాన్ జారీ చేస్తే దానిపై రూ. 50 నుండి రూ. 100 వరకు ఆలస్యంగా జరిమానా విధించవచ్చు.



ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ట్రాఫిక్ నిబంధనల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. మీరు ఉత్తరప్రదేశ్‌లో ఉండి వాహనం నడుపుతున్నప్పుడు చలాన్ జారీ చేస్తే వెంటనే దానిని చెల్లించాలి. ఎందుకంటే ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానా విధించడానికి సిద్ధమవుతోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది.

అంటే, యుపిలో జారీ చేసిన ఒక నెలలోపు చలాన్‌ను చెల్లించడం తప్పనిసరి. లేకుంటే ఆ తర్వాత ఆలస్య రుసుము విధించే నిబంధన ఉంది. ఈ నియమాన్ని పాటించడంలో ఆలస్యం చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఈ కొత్త నియమం ఇప్పుడు అమలు చేస్తోంది. మీ వాహనం చలాన్‌లను సకాలంలో చెల్లించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఇప్పుడు వాట్సాప్ చాట్‌బాట్ (8005441222) ద్వారా వాహన యజమానుల మొబైల్‌కు నేరుగా ఈ-చలాన్ నోటీసు పంపుతున్నారు ఆ రాష్ట్ర ట్రాఫిక్ పోలీసులు. మొదటి దశలో జనవరి 2024 నుండి జూలై 2025 వరకు ఉన్న చలాన్‌ల గురించి సమాచారం పంపిస్తారని డిపార్ట్‌మెంట్ చెబుతోంది. దీని తర్వాత రెండవ దశలో 2022, 2023 సంవత్సరాల పెండింగ్ చలాన్‌ల గురించి సమాచారం కూడా అందుతుంది. దీనితో పాటు వాహన యజమానులు చాట్‌బాట్ ద్వారా తమ చలాన్‌ను తనిఖీ చేయవచ్చు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పౌరుల సౌలభ్యం కోసం ఈ-చలాన్ వ్యవస్థను ప్రారంభించింది. దీని సహాయంతో వాహన యజమానులు ఇంట్లో కూర్చొని చలాన్ చెల్లించవచ్చు. వారు ఏ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం లేదు.

# బ్యాంక్ మోసం కేసు..

## అనిల్ అంబానీ ఆఫీసుల్లో సీబీఐ సోదాలు



**ముంబై:** ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. మనీలాండరింగ్ ఆరోపణలతో అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలు చేపట్టింది. బ్యాంక్ మోసం కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్), అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ అధికారులు శనివారం సోదాలు చేస్తున్నారు.

మనీ లాండరింగ్ ఆరోపణలతో సంబంధమున్న రూ. 2,000 కోట్ల మోసపూరిత ఎస్బీఐ రుణం కేసులో ఈ తనిఖీలు చేపట్టినట్టు సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. కాగా, 2017-19 మధ్య యస్ బ్యాంక్ నుంచి దాదాపు రూ. 3 వేల కోట్ల రుణం తీసుకొని దారి మళ్లించారన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత నెల అనిల్ అంబానీ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే.

### ఫ్రాడ్‌గా గుర్తించిన ఎస్బీఐ

కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనిల్ అంబానీని ఇప్పటికే ఫ్రాడ్‌గా గుర్తించిన విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని అనుబంధ సంస్థలు ఎస్బీఐసహా ఆయా బ్యాంకుల నుంచి మొత్తం రూ. 31,580 కోట్ల రుణాన్ని తీసుకున్నట్టు తాజా ఫైలింగ్‌నుబట్టి తెలుస్తున్నది. అయితే ఈ నిధులను దుర్వినియోగపర్చినట్టు తాము గుర్తించామని ఆర్‌కామ్‌కు పంపిన లేఖలో ఎస్బీఐ స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌కామ్ నడుచుకున్నట్టు పేర్కొన్న బ్యాంక్.. దీన్నో మోసపూరిత రుణంగా వర్గీకరించాలని తమ ఫ్రాడ్ ఐడెంటిఫికేషన్ కమిటీ తీర్మానించినట్టు తేల్చిచెప్పింది. ఇచ్చిన రుణంలో రూ. 13,667.73 కోట్లను రుణ చెల్లింపులు, ఇతర అవసరాలకు వాడుకోవాలని.. అలాగే రూ. 12,692.31 కోట్లను కనెక్టెడ్ పార్టీల చెల్లింపులకు వినియోగించాలన్నది నిబంధన.

కానీ 2016లో రుణ చెల్లింపులకు రూ. 6,265.85 కోట్లను, కనెక్టెడ్ పార్టీలకు రూ. 5,501.56 కోట్లనే ఇచ్చారని ఎస్బీఐ చెప్తున్నది. దేనా బ్యాంక్ నుంచి తీసుకున్న రూ. 250 కోట్ల రుణం, ఐఐఎఫ్‌సీఎల్ నుంచి పొందిన రూ. 248 కోట్ల రుణాలకు సంబంధించి కూడా ఇదే అవకతవకల్ని గుర్తించినట్టు సమాచారం. కాగా, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఏదైనా ఖాతాను మోసంగా ప్రకటిస్తే.. 21 రోజుల్లోగా ఆ వివరాలను ఆర్బీఐకి నివేదించాల్సి ఉంటుంది. అంతేగాక పోలీసులు లేదా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు ఫిర్యాదు చేయాలి.

# వాహనదారులకు గుడ్‌న్యూస్..

## ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ ట్యాక్స్ మినహాయింపు




**ముంబై:** ముంబైలోని అటల్ సేతుపై ఎలక్ట్రిక్ వాహనాలు ఇకపై టోల్ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం దీని గురించి సమాచారం ఇచ్చింది. గతంలో ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్‌గా పిలువబడే అటల్ సేతు దేశంలోనే అతి పొడవైన సముద్ర వంతెన.

**ఎవరికి మినహాయింపు లభిస్తుంది?:** రాష్ట్ర రవాణా బస్సులతో పాటు ప్రైవేట్ కంపెనీల ఎలక్ట్రిక్ బస్సులు కూడా ఈ మినహాయింపు ఉందని పట్టణాభివృద్ధి శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది.

**పాత నిబంధనలో ఏం మారింది?:** ఈ నిర్ణయం మహారాష్ట్ర మోటారు వాహన పన్ను చట్టం, 1958 ప్రకారం తీసుకున్నారు. గతంలో జనవరి 31, 2024న ఒక నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిలో అటల్ సేతుపై అన్ని రకాల వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేయాలనే నియమం ఉంది. కానీ ఇప్పుడు దానిని మార్చడం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలను టోల్ పన్ను నుండి మినహాయించారు. మేలో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అమలులోకి వచ్చింది. ఈ ఏడాది మే నెలలోనే రాష్ట్ర హెూం శాఖ ఎలక్ట్రిక్ కార్లు, బస్సులను టోల్ పన్ను నుండి మినహాయించాలని నిర్ణయించింది. గురువారం జారీ చేసిన ఉత్తర్వుల తర్వాత, శివాజీ నగర్, గవాన్ టోల్ ప్లాజాలలో కూడా ఈ నిబంధన అమలు చేశారు. అటల్ సేతు జనవరి 2024లో ప్రారంభమైంది. ఈ వంతెన ముంబై దక్షిణ ప్రాంతంలోని సెవ్రీని నవీ ముంబైలోని నవా శేవాతో కలుపుతుంది. 21.8 కి.మీ పొడవైన ఈ సముద్ర వంతెన ఇప్పుడు ప్రయాణికులకు, సరుకు రవాణా వాహనాలకు ముఖ్యమైన మార్గంగా మారింది. అటల్ సేతు భారతదేశంలోనే అతి పొడవైన సముద్ర వంతెన. దీనిని గతంలో ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ అని పిలిచేవారు. ఈ వంతెన మహారాష్ట్ర రాజధాని ముంబై దక్షిణ భాగం అయిన సేవరిని నవీ ముంబైలోని నవా శేవాతో కలుపుతుంది. దీని మొత్తం పొడవు దాదాపు 21.8 కి.మీ. ఇందులో దాదాపు 16.5 కి.మీ. సముద్రంపై నిర్మించారు. ముంబై -నవీ ముంబై మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించినందున ఈ వంతెన ట్రాఫిక్ పరంగా చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తారు. ఈ వంతెన ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండటమే కాకుండా వాణిజ్యం, లాజిస్టిక్స్, రవాణా రంగంలో కూడా పెద్ద మార్పును తీసుకువచ్చింది.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక


## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కేబుల్ ఇంటర్నెట్ ఆపరేటర్లు

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**



యాదాద్రి జిల్లా కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్ల ప్రధాన సమస్య అయిన ఎలక్ట్రిక్ స్తంభాల పై నుండి ఉన్న కేబుల్ వైర్లను తొలగించవద్దని వినతి పత్రాన్ని అందజేశారు. కరెంటు స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను తొలగించవద్దని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ త్వరలోనే సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.కేబుల్ ఆపరేటర్లకు విద్యుత్ అధికారులు సంయుక్తంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను తొలగించడం కారణంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రసారాలు మూగబోయాయి దీంతో జిల్లా కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు వారి ప్రధాన సమస్య అయిన విద్యుత్ వైర్ల పై నుండి ఉన్న కేబుల్ వైర్లను తొలగించవద్దని ముందస్తుగా వారు సమాచారం ఇవ్వాలని కోరారు.

## బన్నపేటలో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు

**చేర్యాల/ బచ్చన్నపేట అక్షిత ప్రతినిధి:**



శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల బచ్చన్నపేట మెయిన్ రోడ్, మరియు పురావిధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జనగామ చేర్యాల భువనగిరి కమిటీ అధ్యక్షులు, సభ్యులు దేవేందర్, శ్రీనాథ్, ఉపేందర్, లింగస్వామి, యాదగిరి, శంకర్, ఎదునూరి రాజు, పాండు, లావణ్య, కవిత, నాగలక్ష్మి, లతా, సావిత్రి, రామ, శ్రీవాత్సవ్, శ్రీవిద్య, మరియు బచ్చన్నపేట గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్సీ తాత మధు సంతాపం వ్యక్తం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ లోక్‌సభ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు అంకితభావంతో సామాజిక న్యాయ సాధనకు తన జీవితాన్ని అర్పించిన గొప్ప కమ్యూనిస్టు యోధుడిని దేశం కోల్పోయిందని విద్యార్థి ఉద్యమాల నుంచి జాతీయ రాజకీయాల దాకా ఆయన చేసిన ప్రయాణం ప్రజాసేవకు మార్గదర్శకం నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గానికి రెండు పర్యాయాలు ఎంపీగా సేవలందించిన ఆయన పార్లమెంటరీ వ్యవస్థలో విలువలతో కూడిన రాజకీయానికి ప్రతినిధిగా నిలిచాయని తన సంతాప సందేశంలో ఎమ్మెల్సీ తాతా మధు పేర్కొన్నారు.

సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఆయన నిర్వహించిన బాధ్యతలు వామపక్ష ఐక్యతకు చేసిన కృషి చిరస్మరణీయమైనవి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయన ప్రకటించిన మద్దతు ప్రజల పట్ల ఆయనకు ఉన్న అనురాగం, సామాజిక సమస్యలపై ఆయన చూపిన చైతన్యం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయి అని అన్నారు.ఈ విషాద సమయంలో సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు వారి కుటుంబ సభ్యులకు సీపీఐ నాయకత్వానికి కార్యకర్తలకు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆగస్టు 26 లోపు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణ కుమారి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఆగస్టు 26 లోపు మైనారిటీ అభ్యర్థులు ఉమ్మడి జిల్లాలోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎంజె అరుణ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఆసక్తి గల మైనార్టీ (ముస్లింలు క్రైస్తవులు పార్సీలు జైనులు సిక్కుల) విద్యార్థుల నుంచి ఖమ్మం ఉమ్మడి జిల్లా లోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆఫ్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఎంపీసీ/బైపీసీ గ్రూపులలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి అర్హులని ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను ఆగస్టు 26 లోపు సమర్పించాలని ప్రవేశ పరీక్ష ఆగస్టు 29న జరుగుతుందని అన్నారు.

టిఎంఆర్ జూనియర్ కళాశాల వివరాల కోసం విద్యార్థులు ఖమ్మం బాలికలు సిఓఈ కేంద్రం కొత్తగూడెం బాలురు సిఓఈ కేంద్రం ఫోన్ నెంబర్ లు 9154365017, 7893116918 నందు సంప్రదించాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎం. ఐలయ్య




**నాగారం అక్షిత న్యూస్ :**

నేర నియంత్రణ విభాగంలో, శాంతి భద్రత పరిరక్షణలో ఉత్తమంగా విధులు నిర్వహించినందుకుగాను నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికైనారు. ఈ సందర్భంగా సూర్యాపేటలోని ఎస్పీ కార్యాలయంలో ప్రతినెల జరిగే నేర సమీక్షలో భాగాంగా జిల్లా ఎస్పీ నరసింహా నాగారం ఎస్ఐ ఐలయ్య ప్రశంసిస్తూ నగదు రివార్డును అందజేశారు. ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికైన ఎస్ఐ ఐలయ్యను పోలీసు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, నాగారం సీఐ నాగేశ్వర్‌రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాగోగులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి,23**





నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. సీజనల్ వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్నా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటోందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో చెత్తను తరలించే వాహనాలు, డ్రైనేజీ శుభ్రపరిచే సిబ్బంది, దోమల నివారణకు స్ప్రేలు, మందులు అందుబాటులో ఉండేవాని అన్నారు.సీజనల్ వ్యాధులు వస్తే ముందే అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించేవాళ్ళమని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో అప్పటి కేసీఆర్ గారి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చేదని,కేసీఆర్ గారి హయాంలో శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించారని.కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాగోగులను గాలికి వదిలేసి వదిలేసి అధికారం దాహాన్ని తీర్చుకుంటుందని వాపోయారు.చెత్త కుప్పలు తొలగించక పోవడం వల్ల ప్రతి వీధి దుర్వాసనతో నిండిపోయిందని ,డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో వర్షాలు పడగానే నీరు నిలిచి దోమల పెరుగుదలకు కారణమవుతోందని,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వనరులు కలుషితమవడంతో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు జలుబు, జ్వరం, చర్మవ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.ఆసుపత్రుల్లో పరిస్థితి అయితే మరింత దారుణంగా మారిందని,ప్రాథమిక మందులు కూడా హాస్పిటల్ లో అందుబాటులో లేవని, ఇది కేవలం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని,ప్రస్తుత ప్రభుత్వం తమ అధికార పోరాటాలు, పదవుల పంచాయితీలు, వర్గపోరాటాలకే ప్రాధాన్యం ఇస్తోందని,ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మాత్రం కాంగ్రెస్ నాయకులకు పట్టడం లేదన్నారు.సీజనల్ వ్యాధులు పెరిగిపోతున్నా, ఒక్క అవగాహన కార్యక్రమం కూడా చేయలేదం లేదని,ఇదేనా ప్రజా పాలననా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యమా? అన్నారు.వైద్యారోగ్య శాఖ మంత్రి పేపర్లు, టీవీలలో ప్రకటనలకే ప్రాధాన్యమిస్తున్నారు తప్ప ఒక్క ఆసుపత్రిని కూడా సందర్శించిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ యస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి,మాజీ ఎంపీటీసీష చిరుమర్తి యాదయ్య, కొండూరు శంకర్, దుబ్బాక శ్రీధర్,దోసపాటి విష్ణు, సైదులు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## నెక్కొండలో ఘనంగా మండల స్థాయి కృత్యమేళా

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**





విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు అర్థం కావడానికి, వారి సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉద్దేశించిన మండల స్థాయి కృత్యమేళా కార్యక్రమం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి రత్నమాల ప్రారంభించి ప్రసంగించారు. తరగతి గదిలో కృత్యాల ద్వారా బోధించడం వల్ల విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమవుతాయని, ఆకర్షణీయమైన కృత్యాలతో బోధించడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారని ఆమె అన్నారు.

**బోధనలో నూతన మార్పులు**

ఉపాధ్యాయులు పాఠ్యాంశాలకు అనుగుణంగా కృత్యాలను తయారు చేసి, వాటిని తరగతి గదుల్లో భద్రపరచుకోవడం ద్వారా ప్రతి సంవత్సరం వాటిని వినియోగించుకోవచ్చని ఎంఈఓ రత్నమాల సూచించారు. ఇది బోధనా పద్ధతుల్లో ఒక విప్లవాత్మక మార్పు అని ఆమె అభిప్రాయపడ్డారు. అత్యుత్తమ కృత్యాలను తయారు చేసిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

కృత్యమేళాలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రదర్శించిన కృత్యాలను న్యాయనిర్ణేతలు సమీక్షించి విజేతలను ప్రకటించారు. వారి వివరాలు:

**తెలుగు విభాగం:** ప్రథమ స్థానం - యూపీఎస్ అమీన్‌పేట, ద్వితీయ స్థానం - పీఎస్ రెడ్లవాడ, తృతీయ స్థానం - పీఎస్ పెద్దకొల్పోల్.

**ఇంగ్లీష్ విభాగం:** ప్రథమ స్థానం - పీఎస్ నెక్కొండ, ద్వితీయ స్థానం - యూపీఎస్ సాయిరెడ్డిపల్లి.

**గణితం విభాగం:** ప్రథమ స్థానం - పీఎస్ వెంకటాపురం, ద్వితీయ స్థానం - పీఎస్ నాగారం, తృతీయ స్థానం - పీఎస్ రెడ్లవాడ.

**ఈవీఎస్ విభాగం:** ప్రథమ స్థానం - పీఎస్ పెద్దకొర్పోలు, ద్వితీయ స్థానం - యూపీఎస్ సాయిరెడ్డిపల్లి.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన పాఠశాలలు జిల్లా స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించి నెక్కొండ మండలానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నెక్కొండ, చంద్రుగొండ, అలంకానిపేట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు రంగారావు, రవికుమార్, మీర్ ఇక్బాల్ ఖాన్, న్యాయనిర్ణేతలు రమేష్, ఐలయ్య, వీరన్న, మమతతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు సుమలత, లావణ్య, దేవేందర్, శ్రీనివాస్ మరియు ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ పాల్గొన్నారు.

## అల్వాల్ గ్రామంలో శ్రావణ శనివార ఉత్సవాలు ఘనంగా

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో చివరి శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామ ప్రజలు ఆలయ ప్రాంగణంలో చేరి భక్తి శ్రద్ధలతో ఆరాధనలు చేశారు. భజనలు చేస్తూ బొడ్డెమ్మలు వేసి గ్రామమంతా భక్తి వాతావరణం నెలకొల్పారు.ఆంజనేయస్వామి దేవాలయంలో సప్తాహం కార్యక్రమాలు నిర్వహించగా, సీతా రాముల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. ఊరేగింపులో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించబడింది.ఈ మొత్తం కార్యక్రమాలు దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో విజయవంతంగా పూర్తయ్యాయి.

# ఎంతటోళ్ళు ఉన్నా ఉపేక్షించం

**భూపాలపల్లి ఘటనపై ఎమ్మెల్యే జీఎస్సార్ సీరియస్**

**దోషులపై కఠిన చర్యలు తప్పవ్**

**వరంగల్, అక్షిత బ్యూరో:**



భూపాలపల్లి జిల్లా కేంద్రం గాంధీనగర్ లోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్ఎస్)లో కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీరియస్ అయ్యారు .శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అడిషనల్ కలెక్టర్లు, డీఈవో, డీఎస్పీ ఇతర అధికారులతో కలిసి స్కూల్, హాస్టల్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 11 మంది విద్యార్థులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. 24 గంటల పాటు వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్సీ స్కూల్ లో జరిగిన ఘటన విచారకరమని అన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ చేపడుతున్నామని అన్నారు. స్కూల్ ఆవరణలో ఓ టీచర్ గదిలో ఉన్న దగ్గు మందు సీసా లో ఉన్న పురుగు మందులకు సంబంధించిన ద్రావణం ఉన్నట్లు విచారణలో తేలిందని అన్నారు. అర్బన్ పాఠశాలలో మొత్తం 40 మంది విద్యార్థులు వున్నారని వారి అభిప్రాయం తెలుసుకోవడం జరిగిందన్నారు. టీచర్ల మధ్య గ్రూపు విబేధాలు ఉన్నట్లు తెలుస్తుందని వారి తగాదాల్లో పిల్లలను ఆగం చేసే కుట్ర చేశారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతి గృహాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు కూడా పెంచడం జరిగిందన్నారు. గతంలో మొగుళ్ళపల్లి మండలం కొరికిశాల కేజీబీవీ స్కూల్లో ఎస్ఓ, పిఈటి మధ్యలో విభేదంతో ఇలానే జరిగిందని గుర్తు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై లోతుగా విచారణ మొదలుపెట్టిందని, పిల్లల జీవితాలతో చెలగాట మాడుతున్న ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన చికిత్స అందుతుందని, ఎవరూ ఎలాంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే సూచించారు.

## ఆదర్శ పాఠశాలలో వనమహోత్సవం




**డిండి/ అక్షిత ప్రతినిధి :**

డిండి మండల కేంద్రంలో ని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో శనివారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పాఠశాల మైదానంలో 100 మంది విద్యార్థులు 100 మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎన్. ఎస్. ఎస్. ప్రోగాం ఆఫీసర్ చింత బిచ్చయ్య మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణంలో భాగంగా ప్రతి విద్యార్థి కూడా తన వంతు గా ఒక మొక్క ను నాటాలని సూచించారు. ప్రాణవాయువును అందించేది మొక్కలే అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చింత బిచ్చయ్య, శ్రీలత,రమా, సుశీల, కోదండ రామారావు, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, బాలకృష్ణ, రాజు, రమేష్, విజయ్ ,శ్రీను శ్రీలత, జ్యోతి, రుంషా, ధనలక్ష్మి, సందీప్, పిడి రవి, ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతోంది

**ప్రగతి భవన్ లో కాంగ్రెస్ సమావేశం**

**పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్న ముదిరాజ్ )**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**

ప్రగతిభవన్ లో ఏఐసిసి జనరల్ సెక్రెటరీ విశ్వనాథన్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (చిన్న ముదిరాజ్) బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి,పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, ఇంచార్జీలు హాజరైన ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో ప్రారంభమైన కొత్త పనులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలలో, జిహెచ్ఎంసి పరిధిలలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను తమ దృష్టికి తీసుకురావాలని మంత్రులు వివేక్ వెంకటస్వామి,పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావులు సూచించారు.జూబ్లిహిల్స్ ఉపఎనికపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్టు టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిన్న ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు,తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

# బేబమ్మకు కోలీవుడ్‌లో వరుస ఆఫర్స్..



తెలుగు తెరపై మొదటి సినిమాతోనే సంచలనం సృష్టించిన ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. చిన్న వయసులోనే తెరంగేట్రం చేసి ఫస్ట్ మూవీతోనే ఓ ఊపు ఊపేసిన తారల గురించి చెప్పక్కర్లేదు. ఈ హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. తొలి చిత్రం హిట్టైనా ఇప్పుడు అవకాశాల కోసమే ఎదురుచూస్తుంది. కానీ తమిళంలో మాత్రం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఫస్ట్ మూవీతోనే తెలుగులో సంచలన విజయం సాధించింది. తక్కువ సమయంలోనే సౌత్ ఇండస్ట్రీలో విపరీతమైన ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస అవకాశాలు వచ్చాయి. కానీ ఆ తర్వాత అదృష్టం కలిసిరాలేదు. కృతిశెట్టి... తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేని పేరు. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఒక్క సినిమాతో కుర్రాళ్ల హృదయాలను దోచేసింది. ఉప్పెన సినిమా తర్వాత తెలుగులో ఆమె ఫాలోయింగ్ ఓ రేంజ్ లో పెరిగిపోయింది. దీంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. వరుసగా మూడు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న ఈ చిన్నది.. నెమ్మదిగా వరుస డిజాస్టర్స్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళంలో మూడు సినిమాల్లో నటిస్తుంది. కార్తీ, రవిమోహన్, ప్రదీప్ రంగనాథ్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది కృతి శెట్టి. ఈ సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే. ప్రదీప్ రంగనాథ్ జోడిగా చేసిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ సినిమా వచ్చే నెల 18న రిలీజ్ కానుంది. అలాగే కార్తీ, రవి మోహన్ సరసన నటిస్తున్న సినిమాలపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి.

### కాంతారా ప్రీక్వెల్ ద్వారా
## వందకోట్లపై దృష్టి



కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎక్కై చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న.

## కింగ్డమ్ నుంచి అన్నా...పాట విడుదల







విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.

## కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం
### తండ్రి కమల్ గురించి శృతిహాసన్



సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండ్‌డ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే – కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టె-క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు-స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా



### తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటున్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటుడు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.

## రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

### నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.



## రేపు వరంగల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**బట్టు రామచంద్రయ్య ,**

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**



శనివారం భువనగిరి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆవేదన వెలిబుచ్చారు. తర తరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం ధ్వంసం చేయబడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదం ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని ఆదివాసులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసుల జీవించే హక్కు నిరంతరాయంగా వేటాడబడుతున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కు కూడా ఆపరేషన్ కంగార్ పేరుతో పూర్తిగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, అదాని లాంటి ఈ విధానాలకు వ్యతిరేకంగా రేపు అనగా ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రామచంద్రయ్య కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ్మా, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, అశోక్, నాగమణి, మైసయ్య, వెంకటేశ్, ఎల్లయ్య , యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లుతూ ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, జనరల్ సెక్రటరీ లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు, ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి సందీప్ మహరాజ్ , నాని పంతులు ల సమక్షంలో ఘనంగా శ్రావణమాస ఆఖరి శుక్రవారంను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమావాస్య ముగింపు శుక్రవారం రోజు నుండి ప్రారంభం అయి శనివారం రోజు ముగిసిన సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చడంలో కొంగు బంగారం అయిన అమ్మవారి ప్రాసిస్త్యం గురించి తెలిసిన భక్తులు తండోప తండాలు గా శుక్రవారం రోజు న మొదలై శనివారం వరకు అమ్మ వారి దర్శనం బారులు తీరారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి క్రమ శిక్షణ పద్ధతి లో దర్శనం చేసుకోవడానికి అన్ని రకాల వసతులు కల్పించడం తో ఆలయ కమిటీ చైర్మన్ కార్యవర్గం సభ్యులకి అభినందనలు తెలిపారు. ఆలయం అభివృద్ధికి కమిటీ సభ్యులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారు అని ధార్మిక కార్యక్రమాలు కన్నుల పండుగ వలె జరపడంలో వారి కృషి, ప్రోత్సాహం లు అనిర్వచనీయం అని వారి కుటుంబ సభ్యులకు అన్ని వేళల అమ్మ వారి ఆశీస్సులు ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్, నాని పంతులు ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో అలోక్, బాబురావు, ఇంద్ర నీల్ తదితరుల సహకారం తో ఈ లాంటి ధార్మిక కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ ఈ సందర్భంగా తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహన్, మారుతీ ప్రసాద్,ఆయేషా సరీనా**

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్ అన్నారు. శనివారం స్థానిక ప్రియదర్శని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు.హుజూర్ నగర్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు. హుజూర్ నగర్ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి అది అమలులోకి వచ్చింది అన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఎస్ ఐ మోహన్ బాబు, ఆయా పాఠశాలల అధిపతులు పశ్య శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదా హుస్సేన్, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## సేవ చేయడమే బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ లక్ష్యం




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం అనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ పనిచేస్తుందని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఈ రోజు మండలంలోని, రావుల తండా, విద్యానగర్ తండా లలో బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి తండావాసులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారికి ఏదో ఒక విధంగా సహాయం అనే దృఢ సంకల్పంతో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలనూ మరింత విస్తరింప చేస్తామని తెలిపారు,ఎదుటివారికి సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండీ నయీమ్ జేతురాం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు నేతవత్ వీరు నాయక్, రాయపర్తి పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేష్, మండల నాయకులు కిషన్ నాయక్,యాకుబ్ నాయక్,విజయ్ నాయక్,బద్రు నాయక్,వీరన్న, వెంకటేష్ నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక

**శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు**

**శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయేందిర బోయి**

**శాంతి యుతంగా వేడుకల నిర్వహణకు గణేష్ ఉత్సవ సమితి సహకరించాలి**

**మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి**

**: ఎస్పి డి.జానకి**






**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

శాంతియుత, ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. వినాయక చతుర్థి, గణేష్ నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీవేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని(కలెక్టరేట్) కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్–ఉన్–నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్ర నిర్వహించే

వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. ఈ నెల 27 న వినాయక చతుర్థి,సెప్టెంబర్ 5 న నిమజ్జన వేడుకలు, నెలవంకను అనుసరించి సెప్టెంబరు 5 లేదా 6 వ తేదీన నిర్వహించే మిలాద్–ఉన్–నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్ డిఓ,డిఎస్పిలతో కూడిన అధికారుల కమిటీ పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీలు, నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు.మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి,పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాలు రవాణా కొరకు నిమజ్జన ప్రాంతాలకు వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు.ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ లు మూసివేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదం సంఘటనలు జరిగితే ముందు జాగ్రత్యగా అగ్నిమాపక వాహనంతో సిద్ధంగా ఉండాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్ రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.పోలీస్ శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు.

వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు, ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎంసిపిని అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీజే సౌండ్లను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.నిమజ్జన ప్రాంతాల వద్ద ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు . కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి మట్టి విగ్రహాల వాడకంపై రూపొందించిన గోడ ప్రతిని కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,అదనపు ఎస్.పి.రత్నం,డి.పి.ఓ.పార్థ సారథి, ఆర్.డి.ఓ నవీన్,డి.ఎస్.పివెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి,విహెచ్ పి అధ్యక్షులు మధ్య యాదిరెడ్డి, ఏంఐఎం అధ్యక్షులు ఎం. ఏ. హాది,మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహాగణపతి ప్రత్యేక వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనండి

**కార్యనిర్వహణ అధికారి లావణ్య**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎన్.లావణ్య,ఆలయ ధర్మ కర్తలు,అర్చకులతో కలిసి దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వారి నివాసంలో బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ లావణ్య మాట్లా డుతూ...ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై,సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర,లడ్డు వేలం పాట, రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు.భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి,వెంకన్న, అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటు

**అక్షిత న్యూస్( మునగాల )**



మునగాల: సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటు అని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు శనివారం చిల్లంచర్ల రఘు నాథం స్మారక భవనం సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో ఉద్యమం బాట పట్టి విద్యార్థి నాయకుడిగా యువజన సంఘం నాయకుడిగాభారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగాపార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్రెడ్డి పేద ప్రజల కోసం పనిచేశారని అన్నారుసమాజంలో పేదలుకార్మికులు రైతులుగిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభలలో పోరాడారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న రామయ్యరాఘవరెడ్డి, శ్రీనుతండు శ్రీను సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములుచందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యంబిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణఉడుం కృష్ణకాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డికాసర్ల వెంకట్ కె ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ పాల్గొన్నారు

## వ్యాపార నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 23, అక్షిత న్యూస్:**

మహిళలు చిన్న చిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధిలో వ్యాపార నైపుణ్యాలను మెరుగు పరుచుకొని అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్, మెప్మా పిడి హన్మంత రెడ్డి ఆకాంక్షించారు. శనివారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని సద్దుల చెరువు వద్ద ఫుడ్ ఫెస్టివల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న రుణాలను కేవలం గృహావసరాల కోసం కాకుండా, వ్యాపారం కొరకు వినియోగిస్తే ఆర్థిక స్థితి బలపడుతుందన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు పలు రకాల సంప్రదాయక ఆహార పదార్థాలను ప్రదర్శనలో పెట్టారు. ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య, వార్డ్ అధికారి ప్రణీత, టీఎంసీ శ్వేత, మెప్మా సీఓలు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు చెక్



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 23, అక్షిత న్యూస్:**

రహదారి ప్రమాదాలను ఆరికట్టడంలో వేగ నియంత్రికలు కీలకపాత్ర పోషిస్తాయని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. శనివారం పట్టణంలోని అరవై ఫీట్ల రోడ్ లో ప్రమాదాల నియంత్రణకై 6 ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అతివేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురై, ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు.

# లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం



## పెండింగ్ కేసుల పరిష్కారం

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కోర్టు ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న అన్ని క్రిమినల్ కేసుల పరిష్కారానికి కేసులలో ముద్దాయిలపై జారీ చేయబడిన నాన్ బెయిలబుల్ వారంట్లలో తక్షణ తామీలు, ముద్దాయిల అరెస్ట్ వంటి అంశాలపై సమావేశంలో పాల్గొన్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా, కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సేవా సంస్థ వి మాధవి లత , అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి , యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ , ఏసీపీ యాదగిరిగుట్ట శ్రీనివాస్ నాయుడు , ఏసిపి ట్రాఫిక్ ప్రభాకర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ లతో చర్చించి కేసుల పరిష్కారానికై తగు సూచనలు చేశారు. సెప్టెంబర్ 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికై తీసుకోవలసిన ప్రత్యేకమైనటువంటి చర్యలు, సంబంధిత కేసులలో పార్టీలకు జారీ చేయవలసిన నోటీసులు, కౌన్సిలింగ్ అంశాలపై తగు సూచనలు చేసి , పోలీసు వారు, న్యాయవాదులు తగిన విధంగా సహకరించి జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలని ముఖ్యంగా చిన్న చిన్న తగాదాలను పరిష్కరించినట్లయితే కేసుల భారం తగ్గి తీక్షణమైన నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టటానికి వీలు అవుతుందని తెలిపారు.మారుమూల ప్రాంతాల్లో కూడా ఈ లోక్ అదాలత్ పై ప్రత్యేకమైన అవగాహన ఏర్పరచాలని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయడమైనది తెలియచేసి,

న్యాయమూర్తులు , పోలీసు అధికారులు జాతీయ లోక్ అదాలత్ ప్రచార నిమిత్తమై తయారు చేసిన గోడ పత్రికను ఆవిష్కరించారు. 90 రోజుల మధ్యవర్తిత్వ అవగాహన కార్యక్రమములో బాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో మధ్యవర్తిత్వ న్యాయవాదుల ద్వారా కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు , ఈ మధ్యవర్తిత్వ పరిష్కారంలో బాగంగా వైవాహిక జీవన సంబంధిత రెండు వివాద కేసులు పరిష్కరించినట్లు తెలిపి ప్రజలు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి కేసులు పరిష్కరించుకునేలా కూడా చర్యలు తీసుకోవాలని సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయ రాజ్ కోరారు.

### పోక్సో కేసుల పరిష్కారం తీసుకోవాల్సిన తగు చర్యలపై సమావేశం

పోక్సో కేసుల పరిష్కారం , త్వరితగతిన పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలు, బాధితుల పునరావాసం, అందచేస్తున్న నష్ట ప్రరిహారం సంబంధిత అంశాలపై సమావేశంలో పాల్గొన్న ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, బాలల సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ, జిల్లా పరిరక్షణ అధికారి నరసింహ రావు, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, కౌన్సిలర్ అలివేలు, సఖి సెంట్రల్ అడ్మిన్ వినీలలతో చర్చించి పోక్సో కేసుల త్వరితగతిన పరిష్కారం, బాలల పునరావాసం, బాధితులకు అందచేస్తున్న నష్టపరిహారం అంశాలపై తగు సూచనలు చేసారు

## చలో ఇంద్రపార్క్ ఈనెల 25న ఆర్ కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:**



బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి లేకపోతే యుద్ధమే బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నారు.ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం, శ్రీరామ్, వైష్ణవి, భాస్కర్, శిరీష, ఉమా, మహాలక్ష్మి, రమణ, రమాదేవి, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు

## కల్లుగీత కార్మికులకు సేఫ్టీ కిట్లపై అవగాహన

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణం లోని ఎల్లమ్మ గుడి వద్ద చేర్యాల మండలంలో నీ వివిధ గ్రామల కల్లు గీత కార్మికులకు కటమయ్యా రక్షణ కవచం(కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు) వాడకం పై జనగామ జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ బండకింది అరుణ్ గౌడ్, ఎక్స్ఛేంజ్ ఎస్సై సురేష్ , ఎక్స్ఛేంజ్ ఎస్ఐ సువర్ణ ఆధ్వర్యంలో గీత కార్మికులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. మండల పరిధిలోని ఆకునూరు, చేర్యాల,దొమ్మాట, చిట్యాల, గుర్జకుంట, చుంచనకోట, నాగపురి, కడవెర్గు, అర్జున్ పట్ల, వేచరేణి గ్రామాల గీతా కార్మికులకు 80 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్లు గీత కార్మికులకు ఎలా ఉపయోగించాలో వివరించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షణ కవచం తాటి చెట్టు నుండి జారిన కింద పడకుండా గీత కార్మికులకు ప్రాణానికి హాని జరగకుండా ఈ సేఫ్టీ కిట్ కాపాడుతుందని అన్నారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో చేర్యాల పట్టణ సొసైటీ అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు అనగోని నరసింహులు, ఆకుల కనకయ్య, గుడాల గణేష్, చంద్రమౌళి, తిరుపతి, సత్యనారాయణ, నర్సయ్య మరియు గ్రామాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, గీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు..

**డిండి/ అక్షిత ప్రతినిధి :**



కమ్యూనిస్టు యోధుడు,సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ నాయకులు వ్యక్తం చేశారు.శనివారం సిపిఐ డిండి మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ ప్రజాభవన్ కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.సురవరం సుధాకర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పార్టీకి తీరనిలోటు అని అన్నారు.సిపిఐ రాష్ట్ర 4వ మహాసభ ముగిసిన కొద్ది నిమిషాలకే ఆయన మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యామని అన్నారు.సురవరం సుధాకర్‌రెడ్డి 1942,మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి, తెలంగాణ వైతాళికుడు,గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా,ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు. నివాళులర్పించిన వారు వంకేశ్వరం చక్రి,సాగర్,ఎనమల్ల నవీన్ సురుగి వినయ్,ఎడ్ల శ్రీను, జంగయ్య, జగన్,తదితరులు ఉన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**: ఎమ్మెల్యే మట్టా**



**సత్తుపల్ల, అక్షిత న్యూస్ :**

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారిచే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.వివిధ కళాశాలలకు చెందిన 25 మంది యువకులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదాతలకు పండ్లు, ప్రశంస పత్రాలు అందజేశారు. బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ముఖ్య కార్య నిర్వాహకులు దాదీ ప్రకాష్ మణి 18వ మెమోరియల్ డే ని విశ్వ బంధుత్వ దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ సమాజ సేవా విభాగం తరపున బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమేనని అభిప్రాయపడ్డారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో తన వంతు బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ చీఫ్ డాక్టర్ ఆకాష్ ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రం నిర్వాహకులు బ్రహ్మ కుమారి రాధిక , జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపి, లయన్స్ క్లబ్ తరపున దారా కృష్ణారావు , రవి , రమేష్ బ్రహ్మ కుమారీస్ సత్తుపల్లి శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల మధ్య వినాయక చవితి నవరాత్రులు నిర్వహించుకోవాలి

**- తహసీల్దార్ రాగ్య నాయక్**

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**



అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాగ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకచవితి నిర్వహణ అత్యంత పకడ్బందీగా ఎటువంటి అవాంఛాయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు.ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని కృష్ణనది తీరాన కూడా నిమజ్జనానికి వెళ్ళే భక్తులకు అసౌకర్యానికి గురి కాకుండా పూర్తిగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అటువైపు రాజకీయ పార్టీల నాయకులకు కూడా గ్రామాల్లో అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉంటూ కులమత భేదం లేకుండా అందరూ ఐకమత్యంతో వినాయక చవితి నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్,వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు,నాయకులు పెద్దింటి కొండలు కుర్ర శ్రీను, జయలాల్,లాలు నాయక్ ఇట్టే కోటేశ్వరావు సోమగాని రవి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో రెండు కొత్త భవనాల స్థాపనలు





**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో శనివారం రెండు నూతన భవనాలకు గ్రామపంచాయతీ భవనం మరియు అంగన్వాడి బిల్డింగ్ స్థాపనలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ నాయకులు, పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ రివార్డు గ్రహీత ఎస్సై ఎం. ఐలయ్యను సన్మానించిన జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగారం అక్షిత న్యూస్ :-**



ఉత్తమ రివార్డు గ్రహీత ఎస్సై ఎం.ఐలయ్యను శనివారం నాగారం పోలీస్ స్టేషన్ లో సన్మానించిన జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ ఎం. ఐలయ్య స్థానిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పోలీసు అధికారి ఉత్తమ అవార్డు గ్రహీతగా నిలవడం ఆయన క్రమశిక్షణ, సేవా భావం, పారదర్శకతకు వచ్చిన గుర్తింపు అని కొనియాడారు. సమాజ పోలీసింగ్ వ్యవస్థలో గ్రామసభలు, స్కూళ్ళు, కాలనీలలో అవగాహన సమావేశాలు నిర్వహించి చిన్నచిన్న వివాదాలను చట్టబద్ధంగా, శాంతియుతంగా పరిష్కరించారని తెలిపారు. అదేవిధంగా యువతలో చట్ట అవగాహన, డ్రగ్స్, మద్యం, దుర్వినియోగం, సైబర్ మోసాలపై చైతన్య కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించారని తెలిపారు. మహిళ భద్రత పట్ల, హరాస్మెంట్, నిరోధక చర్యలు, రాత్రివేళలా పహారా బలోపేతం, అత్యవసర ఫిర్యాదులపై దృత్వ స్పందన తో క్రమశిక్షణగా పని చేశారని అన్నారు. మండల పరిధిలోని ఫిర్యాదుల పరిష్కారం కొరకు పోలీస్ స్టేషన్ ను అందరికీ అందుబాటులో ఉంచి పెండింగ్ కేసులను క్రమబద్ధంగా పర్యవేక్షించి తక్షణ న్యాయం కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. పకృతి విపత్తుల్లో ప్రత్యేకంగా స్పందించడంలో భారీ వర్షాలు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసరాల్లో ముందుండి సమన్వయం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే ప్రయత్నాలు ముమ్మరంగా చేశారని కొనియాడారు. ఈ ఉత్తమ అవార్డు మన నాగారం మండల ఎస్సై ఎం.ఐలయ్య నిష్ఠ, నిరంతర సేవ, ప్రజాముక దృక్పథంకి వచ్చిన మన్నన అపరాధ నిరోధం, కేసుల వేగవంత విచారణ, ప్రజలతో సంబంధాలు ఈ మూడు అంచెల్లో మెరుగు ఫలితాలు సాధించడమే జిల్లా ఎస్పీ నుండి అవార్డు పొందడం అభినందనీయమని తెలిపారు. పారదర్శకతలో ప్రతి చర్యకు రాతపూర్వక రికార్డు, ఫాలో అప్, విజిటర్ రిజిస్టర్ పద్ధతిగా నిర్వహణ చేయడంలో మన ఎస్సైకి అవార్డు కలిసి వచ్చిందని అన్నారు. సంవేదన శీలత, బాధితులతో ఓదార్పుగా మాట్లాడి అండగా నిలవడం, బాలల, వృద్ధుల, వికలాంగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం మన ఎస్సై ఎం. ఐలయ్య ప్రత్యేకతని కొనియాడారు. పంచాయతీలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలతో కలిసి భద్ర సమాజం నిర్మాణానికి సుస్థిర మోడల్ నిర్మాణం చేశారని అన్నారు. ఎస్సై ఎం. ఐలయ్య ఉత్తమ అవార్డుతో మాత్రమే కాదు, మంచి పౌర సురక్షా సంస్కృతిని నిర్మించిన అధికారి అనే పేరుతో గుర్తుండిపోతారని, నాగారం మండలానికి ఆయన సేవలు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్, కన్నెబోయిన వెంకటబిక్షం,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ మల్లేష్, చిప్పలపెల్లి మలుసూర్, గద్దల సైదులు, కడారి సోమయ్య, ఎల్మకంటి సోమన్న,మంగదుడ్ల దశరథ, చిప్పలపెల్లి ఉపేందర్, దున్నపోతుల చంద్రశేఖర్, షేక్ హుస్సేన్, కొలిపాక సాయి, షేక్ జాన్, భయ్య వెంకన్న, బుక్క శ్రీను,పాల్వాయి పరుషరాములు, అనంతుల వెంకటయ్య, చిప్పలపెల్లి సోమయ్య, షేక్ సైదులు (బద్రి) గైగుళ్ళ లింగయ్య, కొమ్ము నరేష్,గట్టయ్య,సత్తయ్య,వీరన్న, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న కోదాడకు పద్మశ్రీమందకృష్ణ మాదిగ రాక

**వృద్ధులు,వికలాంగులు, వితంతువులుచేయూత పెన్షన్ దారుల మహాగర్జన సభను జయప్రదం చేయండి**

**ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ**

**అక్షిత న్యూస్ మునగాల**



మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఈనెల 31న కోదాడ,లో(ఆర్.ఎస్.వి.)ఫంక్షన్ హాల్ నందు జరిగే వృద్ధులువికలాంగులు వితంతువులుచేయూత పెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని మండలంలో ఉన్న అన్నిగ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జన సభను విజయవంతంచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ ఓ ప్రకటనలో కోరారుఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు

## బిసి రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యాగ్రహ దీక్ష...

**గడ్డం లక్ష్మీనారాయణ బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు**

**అక్షిత న్యూస్ మునగాల**



మునగాల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ తెలిపారు మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యా మ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించిరాజ్యాంగంలోని 246 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారురాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడ కుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బిసి బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీతిరస్కరించడం కానీ చేయలేదన్నారు కోర్టులు కూడా బిసి రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉన్నాయనే వాదన కూడా వినపడుతుందనిఅలా అయితేదీనిపై న్యాయ పోరాటం చేయాల్సిందే నన్నారు 42శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్ని కలు నిర్వహించనిపక్షంలో యుద్ధం తప్పదని హెచ్చరించారుఈ కార్యక్రమంలో అమరగాని వంశీ, మండవ వీరబాబు, రెస్ సైదులు బీసీ నాయకులూ తదితరులు పాల్గోన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలి

**కుటుంబ నియంత్రణ పాటించాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

గ్రామీణ ప్రాంత ప్రజలలో కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, బొడ్డుపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ,ఈడిడి,హై రిస్క్ రిజిస్టర్లు, ఐరన్ ఫోలిక్ మాత్రల పంపిణీ, డెలివరీలు, సీజనల్ వ్యాధుల వివరాలను పరిశీలించడమే కాకుండా డాక్టర్ తో అడిగి తెలుసుకున్నారు. కాగా శనివారం 65 మంది ఔట్ పేషెంట్లు పి హెచ్ సి కి వచ్చారు. సీజనల్ వ్యాధులతో వస్తున్న వారి వివరాలను డాక్టర్ విజయతో అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి ల ద్వారా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని చెప్పారు. గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా, పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఈ డి డి క్యాలెండర్ ను తు. చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలు అవగాహన లోపంవల్ల కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించరని, అందువల్ల వారికి కుటుంబ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది,డైనింగ్ లను పరిశీలించగా, కిచెన్ లో నుండి వెళ్లే వృధా నీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం, అంతేకాక వాష్ రూమ్ ల ద్వారా బయటకు వెళ్లే మురుగునీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు . ఓపెన్ డ్రైనేజ్ వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగాకుండా చూడాలని ప్రిన్సిపల్ హనుమ కుమారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖతా ముఖి మాట్లాడుతూ చరిత్ర ,భౌగోళిక శాస్త్రం, జనరల్ నాలెడ్జి సబ్జెక్టులపై పలు విషయాలను అడిగి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు .జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఊరురా పనుల జాతర

**ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి.**

**తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే వనపర్తి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో నేడు పనుల జాతర కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని.. అడ్డాకల్ మండల పరిధిలో బలిజపల్లి, కన్మనూర్, చిన్న మునగాల్ చేడు, పెద్ద మునగాలచేడ్, మూసాపేట్, మండలంలోని మహమ్మద్దుసేన్ పల్లి గ్రామాలకు చెందిన, లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం స్కూల్ తాండ లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అమ్మపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ (మాజీ) ప్రస్తుత సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు జి.ప్రేమ్ సాగర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె. రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ టి.రఘు ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. జగదీశ్వర్ రెడ్డి, డి ఎస్ మహేష్, గుండెల ఆంజనేయులు, జిల్లా దిశ కమిటీ మెంబర్ ఎం.రవి నాయక్, మాజీ జెడ్పిటిసి కె. వెంకటస్వామి, మాజీ ఎంపిటిసిలు సి. వెంకటయ్య, రామచంద్ర గౌడ్, శివ శంకర్, వెంకటస్వామి, కె.బాలుచంద్రయ్య, సి.వెంకటేష్, తాహసిల్దార్ ఎన్.సరస్వతి, తాహసిల్దార్ శేఖర్, గ్రామ కార్యదర్శి వెంకటస్వామి, కావలి రాజు, డి.వివేకనంద సాగర్, వడ్డే శేఖర్, డి. రవి సాగర్, డీలర్ శ్రీను, చందురెడ్డి, తదితరులు పాలుగోన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

**కమీషనర్ శ్రీనివాస్‌కు టూ టౌన్ బిజెపి నేతల వినతి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం లో అసంపూర్తిగా ఉన్న మౌలిక సదుపాయాలపై కమిషనర్ జి. శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుంచి రైల్వే ట్రాక్ వరకు రాత్రిపూట వీధి దీపాలు వెలగడం లేదన్నారు. రవీంద్రనగర్ ప్రాంతంలో వీధి దీపాలు మరియు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదన్నారు. పలుచోట్ల పట్టణంలో అనేక సమస్యలు, ముఖ్యంగా నందిపాడు రోడ్డుటాకా రోడ్డు నుండి నందిపాడు బైపాస్ ఎక్స్ రోడ్ వరకు అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేస్తూ రోడ్డు డైవర్షన్ బోర్డు ఏర్పాటు చేయక, ప్రధాన రోడ్డు కావడం అధికారుల పర్యవేక్షణ లోపించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలనీ, చాలా చోట్ల నల్లాలకు ఆన్ ఆఫ్ లేకపోవడంతో నీరు వృధాగా పోవడం తద్వారా దోమలు వ్యాప్తి పెరుగుతుండడం , విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా సమస్యలను పరిష్కరించి పట్టణ ప్రజలకు అన్ని రకాల మంచి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ టూ టౌన్ బీజేపీ అధ్యక్షులు పెద్ద బోయిన వీటియాదవ్, నాయకులు, నందికొండ హరిప్రసాద్, నిరంజన్రెడ్డి, కనపర్తి రాంప్రసాద్, కె.వేణు, చిలుకూరు శ్యాము, కొండేటి శేఖర్, భాష, సృజన , సోమలింగ యాదవ్, మేడి నవీన్, సైదులు, జిల్లా నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, టీ.హనుమంతరెడ్డి , బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు, కనపర్తి సత్యప్రసాద్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పనుల జాతరతో ఊరూరా పండుగ

**ములుగు జిల్లాలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పనుల జాతరలో భాగస్వామ్యం అవుతున్న ప్రజాప్రతినిధులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు**

**కమీషనర్ నుంచి కారోబార్ వరకు అధికారులందరికి అభినందనలు**

**మంత్రి సీతక్కలి**



**ములుగు, అక్షిత బ్యూరో :**

పనుల జాతరతో ఊరురా బతుకమ్మ పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గాల వ్యాప్తంగా ఉత్సాహంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్నాయి. రెండో రోజు పనుల జాతరలో భాగంగా ములుగు జిల్లా మల్లంపల్లి శ్రీనగర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత జెడి. మల్లెంపల్లి మండలంలోని ఎండి. గౌస్ పల్లెలో నిర్మాణం పూర్తి చేసుకున్న కల్వర్ట్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, సుస్థిరత లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ఆద్వర్యంలో శుక్రవారం నాడు పనుల పండగా మొదలైఇంది. ఉపాధి అవకాశాలను పెంచుతూ, మౌలిక సదుపాయాలను విస్తరించే దిశగా పనుల జాతర ముందుకు సాగుతోంది. మొదటి రోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.205 కోట్లతో మొత్తం 13,552 పనులు ప్రారంభించబడగా, రూ.1994 కోట్ల నిధులతో 88,037 అభివృద్ధి పనులకు అనుమతి పత్రాలు జారీ అయ్యాయి. మొత్తంగా రాష్ట్రంలో 1,01,589 పనులు రూ.2199 కోట్ల నిధులతో ప్రారంభమవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఇప్పటి వరకు 65 మందికిపైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పనుల జాతరలో భాగస్వామ్యం కావడం విశేషం. ప్రజల భాగస్వామ్యంతో ఊరూరా బతుకమ్మ పండగగా పనుల జాతర మారింది. పనుల జాతరను మంచి సమన్వయంతో సక్సెస్ సాధించిన పంచాయతీరాజ్ కమిషనర్ నుండి పంచాయతీ కార్యదర్శి, కారోబార్ వరకు అందరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ప్రతి కుటుంబానికి వేతనముతో కూడిన పనిని కల్పించడం ద్వారా మౌలిక వసతుల కల్పన, ఉత్పాదకత పెంపు, సుస్థిరమైన ఆస్తుల సృష్టి లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజా విజయోత్సవానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రములోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సహచర మంత్రులు పాల్గొనడం ఎంతో సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం ఘన విజయం సాధించిందని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రజాప్రతినిధులందరికీ మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## మారుమ్రోగిన గోవింద నామ స్మరణ



**కనకమామిడిలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవిభూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**





**మొయినాబాద్,అక్షిత న్యూస్ :**

గోవింద నామస్మరణతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మారుమోగింది. భక్తులు రెండు చేతులతో మొక్కుతూ గోవిందా హరి గోవిందా నామస్మరణ స్మరిస్తు వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. శనివారం మండల పరిధిలోని కనకమామిడి వెంకటేశ్వ స్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి శనివారంతో పాటు పోలాల అమావాస్య సందర్భంగా సురంగల్ తాజా మాజీ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి దంపతులు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు, ఆలయ పూజారులు కళ్యాణ మహోత్సవాన్ని మంత్రో చరణల మధ్య వైభవంగా నిర్వహించి కళ్యాణ మహోత్సవంలో మంగళసూత్రాన్ని భక్తులందరికి చూపుతూ కళ్యాణ మంత్రోచరణాలను వెదించారు. అనంతరం స్వామి వారికి నూతన వస్త్రాలు, పండ్లు, తలంబ్రాలు సమర్పించి పూలమాలలతో వేధ పండితులు నృత్యాలు చేసి స్వామి వారికి శ్రీదేవిభూద విలకు సమర్పించారు. దీంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ కొండా లక్ష్మికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూజారులు, వేధపండితులు ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు స్వామి వారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో జంటనగరాలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## రక్తదానం...ప్రాణదానం



**ఓం శాంతి నిలయంలో రక్తదాన శిబిరం**

**చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య**






**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**

రక్తదానం ప్రాణదానంతో సమానం అని ముఖ్యంగా యువత రక్తదాన శిబిరాలలో పాల్గొని ఆపదలో ఉన్నవారికి ఆదుకునే వారుగా నిలవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివార%శీ% హిమాయత్ నగర్ సమీపంలోని చిలుకూరు ఓం శాంతి నిలయంలో రక్తదాన శిబిరాన్ని ఆలయ ఇంచార్జి లక్ష్మి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు గాంధీ ఆసుపత్రి వారి సౌజన్యంతో రక్తదాన శిబిరంను ప్రజాపిత బ్రహ్మకుమారి పూర్వ వ్యవస్థాపకురాలు దాది ప్రకాష్ మని దివ్య స్మృతి దినోత్సవం సందర్భంగా ఈ శిబిరాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలంగాణ తిరుపతిగా పేరు పొందిన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రమాదాలు సంఘటనలు చేసుకొని గాయాలపాలై రక్తం పోగొట్టుకున్న వారికి ప్రాణాలు కాపాడుకునేందుకు ఇలాంటి రక్తదానం చేసిన వాటిని వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు రక్తదానం ప్రాణదానంతో సమానమని వారన్నారు. ఓం శాంతి నిలయంలో మానవుని మనుగడకు మనశ్శాంతి లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఓం శాంతి లక్ష్మీ మాట్లాడుతూ ఓం శాంతి కి ప్రపంచ దేశాలకు కేంద్ర బిందువు కౌంటర్ రాజస్థాన్ అని అన్నారు. ప్రపంచ దేశాలలో ఓంశాంతి ఓం శాంతి కేంద్రాలు ఎన్నో కొనసాగుతున్నాయని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రపంచ దేశాలలోని అన్ని కేంద్రాలలో రక్తదాన శిబిరాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరం 25 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమార్ పూర్వ వ్యవస్థాపకురాలు దాది ప్రకాష్ మాని దివ్య స్మృతి దినోత్సవం పండుగలాగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఢిల్లీలో కేంద్రమంత్రి జేపీ నడ్డా ఈ రక్తదాన శిబిరాన్ని ఆగస్టు 17న ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలో 6000 కేంద్రాలు ఉండగా ప్రపంచ దేశాలలో ఎన్నో కొనసాగుతున్నాయని తెలిపారు. బ్రహ్మకుమారి పేరుతో ప్రజలకు మనశ్శాంతి కలిగించేందుకు ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్నో నేర్పించడం అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి చిలుకూరు ఇంచార్జ్ లక్ష్మి విజయ జ్ఞానేశ్వర్ దేవి సంతోష్ రాజు, తిరుపతిరెడ్డి, నరసింహ, రమేష్ లతోపాటు పార్టీ నాయకులు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా విసర్మెంట్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ అశోక్ యాదవ్ కొత్తపల్లి కృష్ణారెడ్డి సదానందం గౌడ్ శంకర్ సురేష్ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల తరలింపులో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండండి

**జి.సుధాకర్ ఏఈ, మండల విద్యుత్ అధికారి పెద్దమందడి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**



వినాయక చవితి పండుగ సందర్భంగా, పెద్దమందడి మండల పరిధిలో గణేష్ విగ్రహాల తరలింపులో, గణేష్ మండపాల వద్ద విద్య సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్దమందడి మండల విద్యుత్ అధికారి సుధాకర్ మండప నిర్వహణకులను, సాధారణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 27న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ విగ్రహాల తరలింపు మమ్మురంగా జరుగుతుందని విద్యుత్ అధికారులు, మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను తొలగిస్తామని, విగ్రహాలు తరలించే రహదారుల్లో విద్యుత్ నెట్వర్క్ పరంగా ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశిస్తూ, సామాన్య ప్రజలు, భక్తులు, మరియు మండపం నిర్వాహకులు, మండపాల వద్ద భద్రత చర్యలు పాటించాలని కోరారు. విగ్రహాల తరలింపులో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండప నిర్వాహకులను కోరారు. విగ్రహాల ఎత్తును బట్టి రూట్స్ నిర్ణయించుకోవాలి. ఒకవేళ ఎక్కడైనా సమస్యలు ఉంటే సమీప విద్యుత్ సిబ్బందికి వెంటనే తెలియజేయాలి. విద్యుత్ లైన్ లో నుండి కనీసం రెండు మూడు అడుగుల దూరం పాటించాలి. లైన్లో ప్రవహించే విద్యుత్ సరఫరా ప్రభావం ఉంటుంది. మెటల్ ఫ్రేమ్ లతో చేసిన డెకరేషన్లతో వీలైనంతవరకు తగ్గించాలని సూచిస్తూ, మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మండపాల విద్యుత్ కనెక్షన్ కోసం స్థానికులు స్తంభాలు ఎక్కరాదని, విద్యుత్ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ పొందగలరని సూచించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన



**నార్కట్ పల్లి,అక్షిత ప్రతినిధి, ఆగస్టు 22**

నార్కట్ పల్లి నుండి మాంద్ర వరకు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి., ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్కెట్‌పల్లి నుండి మాంద్ర రోడ్డు నిర్మాణ పనులకు 14 కోట్లతో శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నేడు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన అనంతరం. చెర్వుగట్టు ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ ను ఎర్పాట్లు చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తామని. నార్కెట్ పల్లి చెరువు 80% నింపాడం జరిగింది., త్వరలో చెరువున ఆహ్లాదకరమైన వాతావరణం రూపొందించడం జరుగుతుందనిఎంపి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే మేముముందుకుపోతున్నామనినేడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నామని. త్వరలో అంబులెన్స్ కూడా అందిస్తామని .ఇంట్రిగెటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపడుతామని,బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్ని,కమీషన్ల కోసమే కాళ్లేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య,పుల్లెంల అచ్చులు,వడ్డే భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 24 | ఆగస్టు | 2025 | పేజీలు: 08



# పేదలకు ఆపన్న హస్తం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : ఆపదలో ఉన్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెల్లబోయిన రాములమ్మకు సీఎంఆర్ఎఫ్ ..మిగతా 2లో



# యూరియాపై ఆందోళన వద్దు

**రాష్ట్రానికి సరఫరా పెంచేందుకు చర్యలు**

**ఆర్ఎఫ్సీఎల్‌లో ఉత్పత్తి పునరుద్ధరణపై మార్గనిర్దేశం**

**సచివాలయంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు సమీక్ష**





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్సీఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశం ..మిగతా 2లో

# ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు



ఆసుపత్రిలో శుద్ధి చేసిన నీరు

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మాటలతో కాదు చేతుల్లోనే

సకల సదుపాయాలతో ఆసుపత్రికి నూతన భవనం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

2

# యూరియా ఇబ్బందులు తలెత్తొద్దు

**నానో యూరియాపై అవగాహన కలిగించాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : జిల్లాకు వచ్చిన యూరియాను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీని వ్యవసాయ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ..మిగతా 2లో



# విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

క్విజ్ సమకాలీన అంశాలపై డిబేట్లు సదస్సులు క్రీడా పోటీలు

బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు

బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు

ఖమ్మం/అక్షిత బ్యూరో : పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డేలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10 వ తరగతి విద్యార్థినీ ..మిగతా 2లో

## యూరియాపై ఆందోళన వద్దు



**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడొద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇబ్బందులు తలెత్తొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ట్రెజరీ ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4 వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు.బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్ సమకాలీన అంశాలపై డిబేట్లు సదస్సులు క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన సర్వే నిర్వహణ బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు.

బ్యాగ్ లెస్ డేలో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కాకుండా ఆటలు ఇతర వినోద కార్యక్రమాలు సామాజిక ప్రోగ్రాం నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ ఉపాధ్యాయులు ఏ రమాదేవి డోరిస్ శైలజ మాధవి దాస్ వెంకటేశ్వర్లు నగేష్ నాగులు పుల్లయ్య పిఈటి ఆదర్ష్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం

**మొదటి పేజీ తరువాయి...**

చెక్కును పంపిణీ చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో వందలాది పేదలకు మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అన్నారు. సిఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, మంద సైదులు పాల్గొన్నారు.

# ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు

**ఆసుపత్రిలో శుద్ధి చేసిన నీరు**

**బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**మాటలతో కాదు చేతుల్లోనే**

**సకల సదుపాయాలతో ఆసుపత్రికి నూతన భవనం**

**భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి :** ప్రతి పేదోడికి ఇల్లు మంజూరు చేసి వారి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ప్రారంభించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అలసత్వం వల్లనే అభివృద్ధి చెందలేదని, కమీషన్లకు కక్కుర్తి పడి ఈ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే నేడు అభివృద్ధి వైపుగా దూసుకు వెళ్తున్నామని, ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని పేదవాడి కలలు కాంగ్రెస్ పాలనలోనే సహకారం అవుతున్నాయని, అతి త్వరలోనే శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రమాదంలో ఉందని త్వరలోనే నూతన భవనాలు కావాలని ఆరోగ్యశాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, 100 పడకల ఆసుపత్రికి ప్రయత్నం చేస్తానని ఈ ప్రాంత అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేస్తూ ప్రభుత్వం చేసే పథకాలను ప్రజలకు వివరించాలని అలా చేసినప్పుడే ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి క్షేత్రస్థాయిలో వెళ్తాయని ఈ సందర్భంగా అన్నారు. రామన్నపేట పాత నియోజకవర్గం కాబట్టి ప్రధానంగా రామన్నపేట ఎంతో అభివృద్ధి కావాల్సిన అవసరం ఉంది కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఈ సందర్భంగా అన్నారు. వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ఆ రకంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, జేల్లా వెంకటేశం, ఎండి రెహన్, పృధ్విరాజ్, గుత్త నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**క్విజ్ సమకాలీన అంశాలపై డిబేట్లు సదస్సులు క్రీడా పోటీలు**

**బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు**

**బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డేలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ట్రెజరీ ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4 వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు.బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్ సమకాలీన అంశాలపై డిబేట్లు సదస్సులు క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన సర్వే నిర్వహణ బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు.

బ్యాగ్ లెస్ డేలో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కాకుండా ఆటలు ఇతర వినోద కార్యక్రమాలు సామాజిక ప్రోగ్రాం నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ ఉపాధ్యాయులు ఏ రమాదేవి డోరిస్ శైలజ మాధవి దాస్ వెంకటేశ్వర్లు నగేష్ నాగులు పుల్లయ్య పిఈటి ఆదర్ష్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేల రాలిన ఎర్రమందారం

## కన్నీటితో కామ్రేడ్ల ఘన నివాళి

## సూరవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపంకి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో స్థానిక సుభాష్ సెంటర్లో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన కామ్రేడ్లు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ మాట్లా డుతూ సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని 1970లో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగాను ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ ఢిల్లీలో నివాసం ఉంటూ విద్యార్థి యువజన సమస్యలపై ఎనలేని పోరాటం చేసిన ఘన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర కార్యదర్శిగా జాతీయస్థాయిలో పనిచేసిన తెలుగువాడని అలాంటి నాయకుడు దూరం కావడం ఎంతో బాధాకరమైన కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ 83 సంవత్సరాల వయసులో గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున మరణించడం జరిగిందని. నల్లగొండలో జరిగిన సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల్లో పాల్గొని ఇదే నా చివరి మీటింగ్ అవుతుందేమోనని బాధపడ్డారని రాబోయే బావి తరాలకు సూరవరం ఆదర్శ ప్రాయమని విషయ పరిజ్ఞానం గల అటువంటి నాయకుడని గొప్ప కమ్యూనిస్టు యోదులని అలాంటి నాయకుని ఆశయాలు నెరవేర్చడానికి సిపిఐ పార్టీ అభివృద్ధికి కంకణబద్ధులై కార్యకర్తలు పని చేయాలని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎర్ర రమేష్, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య ,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య ,బగవంత గంగాపురం వెంకటయ్య, ఉట్కూరు కృష్ణ ,రామచంద్రం, శివరాత్రి సమ్మయ్య ,పెండెం రవీందర్ ,జగన్నాథం ,

మల్లేష్, పల్లె మల్లేష్ ,ఏనూతన రమేష్, కళ్లెం యాదగిరి ,శివరాజ్, నరసింహ ,వివిధ పార్టీ నాయకులు జేల్లా వెంకటేశం,

బావనపల్లి బాలరాజు ,కందుల హనుమంతు, కేశవదాసు వెంకటేశం ,లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి

## మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** సిపిఐ దిగ్గజ నేత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రెండుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికైన ఆయన ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేసి దశాబ్దాలపాటు సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నీతి, నిజాయితీ త్యాగస్ఫూర్తి అందరికీ ఆదర్శమని పేదలు కార్మికులు రైతుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడి నిరాడంబరంగా జీవించారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుడు వెంకట్రామిరెడ్డి కుమారుడిగా తెలుగు ప్రజలకు గౌరవం తెచ్చారని, సిపిఐలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులను ఆకట్టుకోవడమే కాకుండా ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకమని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## :ఎమ్మెల్యే మట్టా రాగమయి





**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** రక్త దానం చేయడం ప్రాణదానం చేయడంతో సమానమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. విశ్వ బంధుత్వ దినోత్సవ సందర్భంగా బ్రహ్మకుమారి సమాజ సంఘసేవకుల ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని స్థానిక జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానం చేయడంతో సమానమని, అనారోగ్యంతో లేదా ప్రమాదాలలో గాయపడి ఆసుపత్రులలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడాలి అనే గొప్ప ఆలోచన చేసిన బ్రహ్మ కుమారి సమాజ సంఘం సేవకుల బృందాన్ని మరియు రక్త దానం చేసిన పలువురు దాతలను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయా నంద్ విజయ్ కుమార్,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ,సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన ఎర్ర సూర్యుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి



**వరంగల్, అక్షిత బ్యూరో:** తమ్మెర భవన్ శివనగర్ లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వివిధ సంఘాల బాధ్యులు, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల మహిళల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అంతేకాకుండా రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, దండు లక్ష్మణ్ ,గుండె బద్రి, గన్నారపు రమేష్,సంఘీ ఎలేంధర, లాదెల్ల శరత్, అక్కపెల్లి రమేష్, చింతకింది కుమారస్వామి, బెజ్జంకి ఏకాంబర చారి, సుంకరి భవాని దస్రు సువర్ణ నాయకులు యాకుబ్ ,రవి, రాజేందర్ వెంకటాద్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కోదాడ నియోజక వర్గ అభివృద్ధిలో మంత్రి ఉత్తమ్

## ఎమ్మెల్యే పద్మావతిల రాజీ లేని కృషి

## మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు...

## లక్ష్మీ పురంలో రూ.3లక్షల ఎమ్మెల్యే నిధుల తో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ ఎర్నేని...



**కోదాడ అక్షిత ప్రతినిధి** కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రాజీ లేని కృషి చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ మునిసిపల్ పరిధి లోని లక్ష్మీ పురం కాలనీ 1వ వార్డులో ఎమ్మెల్యే పద్మావతి తన నిధుల నుండి మంజూరు చేసిన 3లక్షల రూ. లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడా రు.కోదాడ పట్టణం తో పాటు నియోజక వర్గం లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రైతులకు సాగు నీటి కోసం, గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీరు, విద్యుత్ , పాఠశాల లు , అంగన్వాడీ ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయబడింది నేడు జిల్లా లో కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్ర స్థానం లో ఉందన్నారు. పనుల జాతర తో నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నా యన్నారు. కోదాడ పట్టణం లో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి దృష్టి కి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు.కోదాడ ప్రజలు అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. ఈకార్య క్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, లైటింగ్ ప్రసాద్,మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజాం, కృష్ణ బాబు వీరబాబు, జానీ పగ్గిళ్ల వెంకన్న, రఫీ,లక్ష్మి బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం



యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ : శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ఆలయం నందు అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు....

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీ,ఎమ్మెల్యేకు వినతి పత్రం



రామన్నపేట అక్షిత ప్రతినిధి రామన్నపేట కొమ్మాయి గూడెం రహదారిలో ఇటీవల 35 కోట్లతో మంజూరైన నూతన సబ్ కోర్టు భవనానికి రోడ్డు,నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శనివారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి వారు నిధులు మంజూరు చేయించి త్వరితగిన కల్వర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంఏ మజీద్, సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, శ్రావణ్, బాలరాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్**




కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా భోజన విరామ సమ యంలో కొండమల్లేపల్లి తహసిల్దార్ శ్రీ నరేందర్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామక మైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో తపస్ కొండమల్లేపల్లి మండల శాఖ అధ్యక్ష కార్య దర్శులు కొమిరే సైదులు, బద్దెల అంజయ్య, బొమ్ము రవి,మందడి శ్రీకాంత్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు

# మోడీ సర్కారు అడ్డు

**:సీపీఎం**

వేంసూరు, అక్షిత న్యూస్ : వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు కు కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కావాల నే మోకాలడ్డు తుందని వేంసూరులో సీపీఎం నేతలు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై సీపీఎం కార్యకర్తలు గ్రామాలలో అధ్యయనం చేయాలని,ప్రజల నుండి వచ్చిన సమస్యలపై గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజా పోరాటాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలోని ఎర్రా రామయ్య భవనంలో ఎలిగినేని రామారావు అధ్యక్షతన జరిగిన సీపీఎం మండల కమిటి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలు,యువకుల సమస్యలపై దృష్టి పెట్టాలని పార్టీలోకి యువతను,మహిళలను తీసుకొని వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సరిపడా అందాల్సిన




యూరియాను నల్ల బజారుకు తరలిస్తూ కొరత సృష్టిస్తున్నారని,మరో వైపు కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన యూరియాను సగం వరకు కోత పెట్టిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బీసీ రిజర్వేషన్ 42 శాత బిల్లులో ఉన్న 10 శాతం ముస్లింలను రాష్ట్ర ప్రభుత్వం తొలగించాలని అప్పుడే ఆమోదం తెలుపుతామని చెప్పడంలోనే కేంద్రంలో ఉన్న బీజేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న మోడీ ప్రభుత్వ దుర్నీతి కనిపిస్తుందని మొండి పట్టు వీడి వెనుకబడిన తరగతుల కోసం బీసీ రిజర్వేషన్ బిల్లు కు ఆమోదం తెలపాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మిన్నకుండి గతంలో ఉన్న రిజర్వేషన్లను రొటేట్ చేయాలని యోచిస్తున్న స్థితి ఉందన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సిబిఐ,ఈడి,ఎన్నికల కమీషన్ లను ఉసిగొల్పి ప్రతిపక్ష పార్టీల నేతలపై దాడులు చేయిస్తూ ఓట్లను తొలగిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుందని, మేధావులు మౌనం వీడి గళం విప్పాలన్నారు.బీహార్లో కేంద్రం తల పెట్టిన 65 లక్షల మంది ముస్లింలు దళితుల ఓట్ల తొలగింపు చోరీ పై జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటానికి సీపీఎం మద్దతు ఇస్తుందన్నారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్యం చేయడం కమ్యూని స్టులుగా మార్చడమే సీపీఎం లక్ష్యమన్నారు .కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ గ్రామ శాఖలే పార్టీ ఎదుగుదలకు పట్టుగొమ్మలని దాంతో పార్టీ బలోపేతం అవుతుందని గ్రామ స్థాయిలో పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,మోరంపూడి వెంకటేశ్వరరావు,దంకర శ్రీను,అర్వపల్లి వెంకటేశ్వరరావు,ఎడిమందల వెంకటేశ్వరరావు, గడిపర్తి మోహన్ రావు,కొత్తా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**ఎంపీడీవో తాసిల్దార్ వింత పత్రాలు అందజేసిన పాగర్తి సుధాకర్**





ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల తశీల్దార్ కి మరియు ఎంపీడీవో కి వినతి పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు, ముఖ్య అతిథిగా పార్టీ ఇంచార్జి మార్తి వీరభద్ర ప్రసాద్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిందని అన్నారు.హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు.నేలకొండపల్లి మండలం లో అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యల పై స్పందించి సమస్యల పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు.బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే స్పందించి రైతులకి యూరియా కొరత లేకుండా చూడాలని అదేవిధంగా నేలకొండపల్లి మండలంలో పారిశుద్ చేస్తున్న పారిశుధ్యం అధ్వానంగా ఉందని అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టి డెంగ్యూ మలేరియా బారిన పడకుండా ప్రజలను కాపాడాలని అర్హులైన వారికి రేషన్ కార్డులు పేదలకు ఇండ్లు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో పెడతామని ప్రభుత్వాన్ని హెచ్చించారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బాజా రామకృష్ణ మల్లెబోయిన గోవిందరావు ప్రచార కార్యదర్శి సురేపల్లి జ్ఞానరత్నం మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ షేక్ షరిఫుద్దీన్ పురానం దివాకర్ కందరబోయిన వెంకటరమణ మన్నె రాధాకృష్ణ పిట్టల సూరిబాబు కొండ హర్షవర్ధన్ కందరబోయిన గోపీ శివయ్య అల్లి భులక్ష్మి పోతనబోయిన శేషగిరి గెల్ల చక్రపాణి గెల్ల సాయి గెల్ల ప్రవీణ్ కళంగి వెంకటేశ్వర్లు గురిజాల వీరబాబు ఎలెగేటి వెంకటేష్ తదితరుల పాల్గొన్నారు.

## వలిగొండ కేవీబీవీలో లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత**



యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో మండల పరిధిలోని లోతుకుంట లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్(ఎస్వో) దుర్గా సమక్షంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అనుకున్న లక్ష్యానికి చేరువైన అనంతరమే సొంత నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీ టీమ్ దృష్టికి తీసుకురావాలని, ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, స్పెషల్ ఆఫీసర్ దుర్గా, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్సిసి ద్వారా దేశ సేవకు గొప్ప అవకాశం

## సీకేఎం కళాశాల ప్రిన్సిపల్ ధర్మారెడ్డి






**వరంగల్, అక్షిత బ్యూరో:** డిగ్రీ విద్యార్థులు ఎన్సిసి కోర్సును సద్వినియోగం చేసుకోవాలని సీకేఎం గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి అన్నారు. శనివారం వరంగల్ జిల్లా దేశాయిపేట సి.కె.ఎం కళాశాల లో ఎన్సిసి ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో 2024-2025 ఎన్సిసి ప్రవేశాలు నిర్వహణలో 105 మంది వరకు సెలక్షన్ లో పాల్గొన్నారు.విద్యార్థులకు మొదట ఎత్తు, బరువు, రన్నింగ్, సెట్ అప్స్, పుష్అప్స్ మెడికల్ ఎగ్జామునకు సంబంధించినటువంటివి రాత పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహించారు. ఎన్సిసి లో చేరడం వలన దేశభక్తి, క్రమశిక్షణ తో పాటు ఎన్సిసి బి, సి సర్టిఫికెట్స్ భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు రంగాలకు సంబంధించినటువంటి ఉద్యోగాలకు, పై చదువులు చదువుకునే వారికి ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయని కావున అందరూ ఎన్సిసి లో చేరి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎన్సిసి సర్టిఫికెట్స్ ద్వారా భారత ఆర్మీలో చేరి దేశ సేవ చేయడానికి అన్ని రంగాలకు సంబంధించినటువంటి పోటీ పరీక్షల్లో ప్రత్యేక రిజర్వేషన్లు బాయ్స్, గర్ల్స్ కు ఉంటుందని ఎన్సిసి లో ఎంపికైనటువంటి బాయ్స్, గర్ల్స్ కు ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ ఎస్ఎస్ రామదురై, కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, డాక్టర్ జైపాల్ రెడ్డి, మమత, సుమన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, శేషనారాయణ, కమలాకర్, సీనియర్ క్యాడేట్స్ తాజుద్దీన్, టోనీ, ప్రణయ్, నందిని, తేజోమయి, అక్షయ, హస్మ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యం కావాలి

## మన పిల్లల భవిష్యత్తు కోసం, మన అందరి విముక్తి కోసం బీసీలు చైతన్యం కావాలి

## మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు




**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి గార్డెన్లో మన ఆలోచన సమితి (మాస్) ఆధ్వర్యంలో బీసీల సమావేశం సభాధ్యక్షులు మారోజు రాజు చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మనకోసం మన పిల్లల భవిష్యత్తు కోసం మన అందరి విముక్తి కోసం బీసీల చైతన్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. 9 నెలల క్రితం మన ఆలోచన సమితిగా మన ముందుకు వచ్చిందని అనేకమంది ఆలోచనపరులు మేధావులు కార్మిక సంఘాల నాయకులు విద్యార్థి యువజన ,ఉద్యోగ మహిళా సంఘాలు అనేకమంది జత కలిశారని గుర్తు చేశారు. 33 బీసీల రిజర్వేషన్లు, 23 శాతానికి కుదించడం ఎంతవరకు సమంజసం అన్నారు. జనాభాలో 10% ఉన్నవారు చట్టసభలలో 135 సార్లు రాజ్యాంగ సవరణ చేసినారు అన్నారు. 90 శాతం ఉన్న బహుజనులము, 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఓటు వేసి వారిని మంత్రులను ముఖ్యమంత్రి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మనము కులాలుగా విడిపోయిన బీసీలుగా ఒకటై, మన ఓటును మనమే వేసుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 134 కులాలు ఉన్నప్పటికిని అందులో 23 సంచార జాతుల కులాలు ఉన్నాయని, వాటిని ఏ ప్రభుత్వం గుర్తించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తొలి దశ ఉద్యమంలో 360 మంది బలిదానాలు చేసుకుంటే అయితే అందులో 335 మంది బీసీ ఉన్నారని ఆయన అన్నారు. మలిదశ ఉద్యమంలో 1400 మంది బలిదానాలు




చేసుకుంటే అందులో 1200 మంది బీసీలు ఉన్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో బీసీ కులాలు ఎవరైతే ఉన్నారో వారితో కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. జరగబోయే బీసీల సమావేశానికి ఒక్కొక్క బీసీ బిడ్డ 11 మందిని తీసుకురావాలని ఆయన అన్నారు. 90 శాతం ఉన్న జనాభా కు 10 శాతం డబ్బు ఉందని, 10 శాతం గల జనాభాకు 90 శాతం డబ్బు ఉందని ఆయన అన్నారు.నేడు వందలాది మంది క్రియాశీలక సభ్యులతో ఈ సంస్థ అనతి కాలంలోనే ఉండలాది మండలాలు కార్యక్రమాలు నిర్వహించే స్థాయికి ఎదిగిందని జనవరిలో ఈ యాదగిరిగుట్టలో రెండు రోజుల శిక్షణ శిబిరాలు నిర్వహించుకున్న ఘనత ఈ సంస్థ దేనిని అన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహా గౌడ్, దొంత ఆనందం,పూస నరసింహ బెస్త,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరి చారి,బిసి నాయకులు అశ్వాల బాలరాజు, ఓరిగంటి శ్రీనివాస్ గౌడ్,

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె గోపాల్ గౌడ్, తాళ్ల మహేష్ గౌడ్,

ఆడాల గణేష్,ఇందిరాల రమేష్, మాజీ ఎంపీపీ జయమ్మ, పాల్గొన్నారు

# నూతన ఎంపీడీఓను సన్మానించిన బిజెపి నాయకులు



**సిద్దిపేట జిల్లా అక్షిత** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఎంపీడీఓ గా నూతనంగా బదిలీ పై వచ్చిన మండల అభివృద్ధి అధికారి చిలుముల శ్రీనివాస్ ని శనివారం మర్యాదపూర్వకంగా బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ నాయకులతో ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి , నర్ర మహేందర్ రెడ్డి, కుర్రారం బాలనర్సయ్య, ముచ్చేంతుల సిద్ధారెడ్డి, వడ్లకొండ వెంకటేశం, నిమ్మ లక్ష్మారెడ్డి, బయ్యారపు యాదగిరి, మారబోయిన మహేష్, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఎక్స్ ప్రెస్ రైళ్ళను నిలపాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీ చామలకు వినతి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** రామన్నపేట రైల్వేస్టేషన్లో గతంలో మాదిరిగా ప్రధాన రైళ్లు అయిన నారాయణాద్రి, పలనాడు,డెల్టా, ఫలక్నామా ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపి పరిసర మండల ప్రాంత ప్రయాణికుల సమస్య తీర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటకు విచ్చేసిన స్థానిక ఎంపీ చామలి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట రైల్వేస్టేషన్లో ఇక్కడి ప్రాంత ప్రజలు అదేవిధంగా చౌటుప్పల్, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్ పరిసర మండలాల ప్రజలు కేంద్రంగా చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు చేనేత కార్మికులు నిత్యం రైళ్లలో ప్రయాణిస్తూ ఉండే వారిని కరోనా సమయంలో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలిపివేయడంతో వాటిని పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి చొరవ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు గొరిగె సోములు, పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ శానకొండ వెంకటేశ్వర్లు గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడిగూడెం ఆదివాసులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

**న్యూడెమోక్రసీ**



చర్ల/ అక్షిత న్యూస్. అక్షిత చర్ల మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు 1995 నుంచి సాగు చేస్తున్న సర్వే నంబర్లు 62, 65 భూములను ఆదివాసులకే పంచాలని, వారిపై పెట్టిన తప్పుడు కేసులను తక్షణమే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివాసి కుటుంబాలు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చర్లకు వచ్చిన పిఓ కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ , ఆదివాసుల హక్కులను ఫారెస్ట్ అధికారులు లెక్కచేయకపోవడం దుర్మార్గమన్నారు. సాగులో ఉన్న భూముల్లోకి ప్రవేశించి పంటలను పీకివేయడం, మొక్కలను తొలగించడం, అమాయకులపై తప్పుడు కేసులు నమోదు చేయడం తీవ్రంగా ఖండించారు. గతంలో కూడా హెచ్చరించినప్పటికీ చర్యలు కొనసాగుతున్నాయని, ఇంతవరకు మామిడిగూడెం గ్రామానికి చెందిన తొమ్మిది మంది మహిళలను అరెస్టు చేసి ఏడుగురిపై కేసులు నమోదు చేసి, ఒకరిని విడిచిపెట్టి, మరో మహిళ ఆచూకీ తెలియకుండా ఉంచడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఆమె ఆచూకీని వెంటనే వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఆదివాసులకు లభించే 1/70 ఏజెన్సీ చట్టం ప్రకారం భూములు మళ్లీ వారికే పంచాలని, అధికారులయినా ఫారెస్ట్ సిబ్బందియినా ఇతర సామాజిక వర్గాల ఒత్తిళ్లకు లొంగకుండా పేదల పక్షాన నిలవాలని ఆయన స్పష్టం చేశారు. కేసులు ఎత్తివేయకపోతే, అరెస్టయిన వారిని విడుదల చేయకపోతే, ఆచూకీ తెలియని మహిళను వెంటనే బయటపెట్టకపోతే దశలవారీగా తీవ్ర ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు. భద్రాచలం ఐటిడిఏ పిఓ ఆదివాసి ప్రతినిధుల సమస్యపై ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ, తెల్లం పెంటమ్మ, కొమరం సమ్మయ్య, చల్లం శ్రీను, శ్యామల అరుణ, తెల్లం వెంకటరమణ, కొమరం రామక్క తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు.

**ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు...**



కోదాడ అక్షిత ప్రతినిధి తల్లి చనిపోయిన పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా పదిమందికి మంచి చేయాలన్న సంకల్పంతో తన తల్లి నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు శనివారం తన తల్లి సీతారావమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందారు. తల్లి చనిపోయిన బాధలో ఉండి కూడా తన తల్లి నేత్రాలు మరి కొందరికి ఉపయోగపడాలన్న సంకల్పంతో ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించడంతో వారు నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఒరుగంటి కిట్టు, నాగు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి యాద సుధాకర్, గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, పందిరి సత్యనారాయణ, ప్రభాకర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి పథంలో కోనాపూర్

**నాడు అధ్వానం-నేడు అభివృద్ధి పథం**

**రూపురేఖలు మారుతున్న కోనాపూర్**

**ప్రజా ప్రభుత్వం లో తీరుతున్న ప్రజల బాధలు**

**దశబ్దాల గోసలు తీరుతున్న వైనం హర్షం వ్యక్తం చేస్తున్న జనం.**



దుబ్బాక అక్షిత ప్రతినిధి ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న పనులు నేడు ప్రజా ప్రభుత్వంలో పరుగులు తీస్తున్నాయి. నాడు ఎవరు పట్టించుకోక అనాథగా కూనరిల్లిన పల్లె, నేడు నిధుల వరదతో ప్రగతి పథంలో పయనిస్తుంది. దశబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు నేడు మెరుపు వేగంతో ముందుకు సాగుతున్నాయి. ఇది దౌలా_బాద్ మండలం కోనాపూర్ గ్రామం ప్రస్తుత పరిస్థితి. మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరం లో ఉండేది. కానీ నేడు పరిస్థితి మారింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాలలో ప్రజల మౌళిక వసతుల కల్పన పై దృష్టి పెట్టడంతో కోనాపూర్ రూపు రేఖలు మార్చుకుంటుంది. ప్రగతి పథంలో పయనిస్తుంది.

గ్రామాన్ని స్వచ్ఛతకు మారు పేరుగా నిలపడం కోసం మురుగు నీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఐదు లక్షలతో మురుగు నీటి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వర్షం పడి వరద వస్తే బురదగా మారే గ్రామంలో అంతర్గత రోడ్లు ప్రస్తుతం 7.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. గత ప్రభుత్వాల హయాంలో 19 ఏళ్ళుగా అసంపూర్తిగా ఉన్న బీసీ కమ్యూనిటీ భవనం 5 లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో దాదాపు పూర్తి కావస్తుంది. 10 ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనం 7



లక్షల రూపాయల ఎస్డీఎఫ్ నిధులతో పనులు ప్రారంభమయ్యాయి. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు గ్రామంలో తొలి విడతలో అర్హులైన 9 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పనులు ప్రారంభం అయ్యాయ మారనున్న గ్రామ రూపురేఖలు

నిన్నటి దాక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న కోనాపూర్, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి దశల వారిగా గ్రామానికి నిధులు వస్తుండటం, గతంలో మొదలై నిలిచిపోయిన పనులు మళ్ళీ మెదలు కావడం, గ్రామం లో మురుగు నీటి కాలువలు, సీసీ రోడ్లు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తుండటంతో గ్రామం యొక్క రూపురేఖలు మారనున్నాయి. మరో కొద్ది రోజుల్లో మిగిలి ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు నీటి కాలువల నిర్మాణానికి మరిన్ని నిధులకు ప్రతిపాదనలు పంపారు. వాటితో పాటు గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు పంపారు. త్వరలో నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది. ఇవన్నీ పూర్తి అయితే కోనాపూర్ కోటి వెలుగుల కాంతితో అభివృద్ధి పథంలో దూసుకు పోనున్నది.

**మరిన్ని నిధులకు ప్రయత్నం చేస్తాం**

కోనాపూర్ గ్రామానికి నిధులు వస్తున్నాడం సంతోషకరం. ఇది గ్రామస్తుల సమిష్టి విజయం. అందరం ఏకతాటి మీద ఉండడం వల్లే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది. దీనికి తోడు ప్రజా ప్రభుత్వం యొక్క సహకారం మరువలేనిది. రాబోయే కాలంలో మరిన్ని నిధుల కోసం, అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు పంపించాం త్వరలో నిధులు వచ్చే అవకాశం. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుకుంటున్నాం. అని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్ అన్నారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ధనంజయ నాయుడు ఎన్నిక

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి. మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరిగిన సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ఎన్నికయ్యారు. హుజూర్నగర్ కు చెందిన ధనుంజయ నాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ లో 25 పైసల సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరారు. ఆ తరువాత కాలంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల లో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ఈ ప్రాంతంలోని అనేక మంది కి నాట్యాభ్యాసం లో శిక్షణ ఇస్తూ, ప్రజానాట్య మండలి హుజూర్నగర్ పట్టణ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ గా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, సుమారు 15 సంవత్సరాలు పనిచేసి, ఆ తర్వాత మిర్యాలగూడ లో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ, హుజూర్నగర్ నియోజకవర్గం గా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలో పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి, నేరేడుచర్ల లోనే స్థిరపడి నేరేడుచర్ల, పాలకీడు, మఠంపల్లి, పెన్ పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ, గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన బీసీ



హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ కి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని, శాసనసభలో ఒక ఎమ్మెల్యే, శాసనమండలిలో ఒక ఎమ్మెల్సీని, అలాగే సింగరేణి ఎన్నికల్లో గెలుపు మరియు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి సిపిఐ పరం అయ్యాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని పదవులు వచ్చే అవకాశాలు ఉన్నందున సిపిఐ తో పాటు ఇతర వామ పక్షాల్లో పని చేసిన కమ్యూనిస్టు అభిమానులు, తిరిగి మళ్లీ ఎర్ర జండా గూటికి చేరుతున్నారని, సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో తనకు రాష్ట్ర కమిటీ లో స్థానం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, నా ఎన్నిక సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి కి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు, సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు, ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, హర్షం వ్యక్తం చేశారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి

**నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్**




ఖమ్మం/అక్షిత బ్యూరో : శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ సూచించారు. నిన్న నేలకొండపల్లి మా ప్రతినిధి తో మాట్లాడుతూ గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ ఆన్లైన్ లో మండపం నిర్వాహకులు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుం దన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆతరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాల న్నారు. గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ లో ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలి.విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలని వాహనాలు తిరిగే రోడ్లపై మండపాలు నిర్వహించద్దని సూచించారు. గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుక నాణ్యమైన విద్యుత్ తీగలు పరికరాలు గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలి. వర్ష కాలాన్ని దృష్టి పెట్టుకొని ప్రతీ మండపాన్ని రేయిన్ ప్రూఫ్ టెంట్ తో పాటు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి .గణేష్ మండపాలు ప్రజా రవాణాకు ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.పశువులు కోతులు, కుక్కలు గణేష్ మండపాలలోకి రాకుండా నిర్వాహాలు బాధ్యతలు తీసుకోవాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగిం చాలని సూచించారు. మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులలోను డిజేను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం పేకాట ఆడటం అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.మండపాల వద్ద ఏదైనా అనుమానా స్పదంగా బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వస్తువులు వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు, సమన్వయ సమావేశం**






వరంగల్, అక్షిత బ్యూరో: ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించు కోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకు నేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూ డదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమ తులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించ చకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ - ఉన్ -నబీ ఒకరోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, బారికేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జనగామ జిల్లా కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పేయి లు మాట్లాడారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులతో పోలీసుల సమావేశం



రామన్నపేట అక్షిత ప్రతినిధి రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండప నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి నాగరాజు మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ,ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని తెలిపారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. రాత్రి సమయంలో మండపం వద్దనే పడుకోవాలని, డీజే లకు పర్మిషన్ లేదని, ఎవరైనా పోలీస్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సురవరంకు సిపిఐ జిల్లా సమితి ఘన నివాళి.



భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతిచెందారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి అయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యలకోసం, అసంఘటిత రంగ కార్మికులు,గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వాణిని బలంగా వినిపించి సమస్యల పరిష్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్ధత, నిరాడంబర జీవనశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెద్దాడ నగేష్, భూక్య శ్రీనివాస్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# ముమ్మరంగా పనుల జాతర



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలంలో 36 పశువుల పాకలు ఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యాయని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ తెలిపారు. అందులో 7 ములకలకాలువ, అన్నారం, తక్కెళ్ళపాడు గ్రామాలలో ఒక్కొక్కటి చొప్పున గోగువారిగూడెం, రుద్రారం గ్రామాలలో రెండు చొప్పున మొత్తం 7 పశువులపాకలకు మార్కౌట్ చేసి ప్రారంభించారు. గొర్రెలపాక ఊట్లపల్లి గ్రామంలో ఒకటి ప్రారంభించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు రెండు ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో డ్రైన్ ఎండ్ పాయింట్ కమ్యూనిటీ సోక్ పిట్స్ 48 మంజూరయ్యాయన్నారు.. అందులో 32 ప్రగతిలో ఉన్నవి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడి భవనాలు%శ్రీ% తక్కళ్లపాడ్, వెంకటాద్రిపాలెం రెండు గ్రామాలలో ఒక్కొక్కటి రూ.12 లక్షల అంచనాలతో, వెంకటాద్రిపాలెం, జాలుబాయి తండాలో గ్రామపంచాయతీ భవనాలు రెండు ఒక్కొక్కటి 20 లక్షల అంచనాలతో, తక్కళ్లపాడు బాలికల మండల ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ రూ.2 లక్షల అంచనాలతో జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. పనుల జాతర సందర్భంగా గ్రామపంచాయతీ ములకలకాలవ గ్రామసభ నిర్వహించి100 రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి హామీ పథకం వేజ్ సీకర్ కు గ్రామపంచాయతీ పరిధిలో ఉత్తమ సేవలందించిన మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానించారు. ఉపాధి హామీ పథకం కింద పశువుల పాకకు మార్కింగ్ చేశారు. స్వచ్ భారత్ మిషన్ నిధులతో డ్రైన్ ఎండ్ పాయింట్ కమ్యూనిటీ సోక్ పిట్ పని ప్రారంభించారు. ఉపాధిహామీ పథకం కింద జాలుబాయి తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం రూ. 20లక్షలతో చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో డిఎల్పిఓ రాఘవరావు, ఇజిఎస్ ఎపిఓ కళావతి, టిఎ పురుషోత్తం, వెంకన్న పంచాయతీ కార్యదర్శి, ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సురవరంకు ఘన నివాళులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో సిపిఐ సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు ప్రజా పోరాటాలు చేసి సిపిఐ ముందు భాగంలో ఉండుటకు ఆయన వంతు కృషి చేసే వారన్నారు. ఆయన తుది శ్వాస వరకు మీరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి మరణం సిపిఐకి తీరని లోటుని వారన్నారు కమ్యూనిస్టు పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయినదన్నారు. ఆశయ సాధన అజా రామరమన్నారు. విప్లవ జోహార్లు జోహార్ రెడ్ స్టార్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి జోహార్ జోహార్లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శిలు జిల్లా యాదగిరి పోలేపల్లి ఉదయ్ కుమార్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ వర్కింగ్ ప్రెసిడెంట్ డి శాంతి, సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, సమాఖ్య నాయకురాలు బంటు రాజేశ్వరి ఎర్రమాద సులోచన సమితి సభ్యు లు ఎర్రమాద శ్రీనివాస్ రెడ్డి, బసక పరమేష్ రవినాయక్ పాల్గొన్నారు

# చిట్టి చేతులు - గట్టి సంకల్పం








**స్మార్ట్ కిడ్జ్ లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథుల తయారీ**

**మట్టి గణపయ్యలను తయారు చేసిన చిట్టి చేతులు**

**చైతన్య పరిచిన ఎకో ఫ్రెండ్లీ అవగాహన ర్యాలీ**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తయారు చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు.వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను అందంగా రూపొందించారు. మట్టి గణపయ్యలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. పలు రకాల కూరగాయలతో పండ్లతో పూలతో దినుసులతో బియ్యం బిస్కెట్స్ ఇడ్లీ ఆకులు పలు రకాల ఆకృతులలో గణనాధులకు రూపం ఇచ్చారు.అనంతరం చిన్నారులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో నగరంలోని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపయ్యలనే పూజించాలని పర్యావరణాన్ని రక్షించాలని రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజించకుండా పర్యావరణానికి రక్షణ కల్పించాలని కోరుతూ జరిపిన ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకుని చైతన్యపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ భక్తులందరూ మట్టి వినాయకులతోనే గణేష్ వేడుకలను పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పర్యావరణాన్ని చెరువులను నీటి వనరులను కాలుష్యరహితంగా ఉంచడానికి ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలకే పూజలు జరపాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తమ పాఠశాలలో కాలుష్యరహిత పర్యావరణ రక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతోనే మట్టి గణపయ్యలు తయారు చేయడం జరిగిందని తెలిపారు గణేష్ వేడుకలను పర్యావరణహితంగా ఆధ్యాత్మికంగా కాలుష్య రహితంగా ప్రజలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**బత్తుల లక్ష్మారెడ్డి**







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించి అన్ని మతాలు, కులాలు కలిసి ఉన్నారని రాష్ట్రానికి మంచి సందేశం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శనివారం స్థానిక ఐఎంఎ భవనంలో గణేష్ చవితి వేడుకలు, నిమజ్జనంపై శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్, విద్యుత్ అధికారులు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. గణేష్ వేడుకలు, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేయవద్దని కోతులు, కుక్కలు నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ మార్కెట్ 15వార్షికోత్సవ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. ఎలాంటి డిజె అనుమతి లేదు పెట్టవద్దని నల్లగొండ అదనపు కలెక్టర్ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన తెలపాలన్నారు. నిర్వాహకులు రాత్రి వేళ మండపాల్లో ఒకరిని కాపలా పెట్టాలని డిఎస్పీ కె. రాజశేఖరరాజు కోరారు. ఊరేగింపు ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్టు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్న పిల్లలను నిమజ్జనంకు తీసుకు రావద్దన్నారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా చేస్తామని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. ఏడాదికోసారి జరిగే ఉత్సవానికి పట్టణంలో డీజే అనుమతి నివ్వాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కోరారు. పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పట్టణం శాంతికి నిలయం అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. పోటి పడి భారీ విగ్రహాల వల్ల ఇబ్బంది పడవద్దని డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు అన్నారు. అందరి సహకారం తో ఉత్సవాలు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం రెడ్డి అన్నారు. మునిసిపల్ అధికారులు సమావేశంలో రాకపోవడం విచారకరమని బిజెపి నాయకులు బంటు సైదులు పేర్కొనగా సబ్ కలెక్టరేట్ సమావేశంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నిర్ణయం తీసుకున్నామని డిఎస్పీ కె.రాజశేఖర్రాజు వివరించారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్, విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసచారి, మిర్యాలగూడ ఒన్, టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్. మోతీరాం, సోమనర్సయ్య, పిఎన్డి.ప్రసాద్, ఎస్ఐలు సైదిరెడ్డి, ఎం.లక్ష్మయ్య, చల్ల వెంకటేశ్వర్లు, హరీష్ రెడ్డి, నియోజకవర్గం క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముండ్లగిరి కాంతయ్య, జమాతే అవామ్ అధ్యక్షుడు ఎంఎ.సమిఖాద్రి, ముఫ్తి ఎండి.ఉమర్ లు పాల్గొన్నారు.